K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 219, పేజీలు - 09

శుక్రవారం, నవంబర్ 10, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL:9685824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION.,
CHATRINAKA

కాంగ్రెస్ చేతికి బీఆర్ఎస్ అస్త్రం

– జోరుగా ప్రచారం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య ప్రధాన పోటీ కొనసాగుతోంది. బీజేపీ సామాజిక సమీకరణాల ఆధారంగా ముందుకు వెళ్తోంది. హెూరా హెూరీ ప్రచారంతో పార్టీలు దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మంత్రి కేటీఆర్ రైతు బంధు పైన చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతు బంధు అమలు విషయంలో పరిమితులు గురించి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ కు అస్త్రంగా మారుతున్నాయి.

బీఆర్ఎస్ వర్సస్ కాంగ్రెస్

బీఆర్ఎస్ పైన ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ వినూత్న ప్రచారం ప్రారంబించింది. గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు అవి అమలు కాకపోవం పైన డిజిటల్ మీడియా ప్రచారం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. అటు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ పథకాలకు పోటీగా బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించింది. ఇప్పుడు వీటి ఆధారంగానే ప్రజలను తమ వైపు తిప్పుకొనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రైతు బంధు పథకం ద్వారా బీఆర్ఎస్ ఇప్పటి వరకు రూ 10 వేలు ఇస్తోంది. కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే రూ 15 వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. బీఆర్ఎస్ దీనిని రూ 16 వేలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమయంలో మంత్రి కేటీఆర్ రైతుబంధుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేసారు.

కేటీఆర్ వ్యాఖ్యల కలకలం

మంత్రి కేటీఆర్ తెలంగాణ పారిశ్రామికవేత్తల సమాఖ్య సమావేశంలో పాల్గొన్నారు. రైతు బంధు పథకం విషయంలో భూ పరిమితి పెట్టాలనే అభిప్రాయం బాగా ఉందని చెప్పుకొచ్చారు. తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత రైతు బంధుపై పరిమితి అంశం పరిశీలించి కీలక నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఈ పథకం కింద లబ్ధి పొందే రైతులకుండాల్సిన భూమిని.. 4 లేదా 5 ఎకరాలకు పరిమితం చేయటం గురించి పరిశీలన చేస్తామని వివరించారు. తెలంగాణలో ఎక్కువ భూమి ఉన్న రైతులు చాలా మంది ఉన్నారని.. దీంతో వారికి రైతుబంధు నగదు అంతే స్థాయిలో వస్తుందన్నారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు కాంగ్రెస్ కు ప్రచారాస్త్రంగా మారాయి. రైతుబంధు తమ ఘనతగా చెప్పుకుంటున్న బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పరిమితులు విధిస్తామని చెప్పటం ద్వారా రైతులకు నష్టం జరుగుతుందని హెచ్చరిస్తోంది.

నామినేషన్ల సందడి

మరో వైపు నామినేషన్లకు నేడు చివరి రోజు కావటం వల్ల గురువారం మంచి ముహూర్తం ఉండటంతో పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. పార్టీలకు అతీతంగా ప్రముఖ నేతలంతా గురువారం తమ నామినేషన్లు 6లో

బీహార్ లో పెరిగిన రిజర్వేషన్లు

- రిజర్వేషన్ల పెంపుకు బిహార్ అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం
- 50 శాతం నుంచి 65 శాతానికి పెరగనున్న రిజర్వేషన్లు
- కులగణన నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు పెంచిన సర్కార్

పాట్నా (ప్రశ్న న్యూస్) లోక్‌సభ ఎన్నికల ముందు రాష్ట్రంలో కులగణన నిర్వహించి సంచలనం సృష్టించిన నితీశ్ కుమార్.. తాజాగా రిజర్వేషన్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనలకు బిహార్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దీంతో సుప్రీంకోర్టు తీర్పుకు భిన్నంగా బిహార్‌లో 65 శాతం రిజర్వేషన్లకు బిహార్ శాసన సభ ఆమోదం తెలిపింది. ఈ మేరకు బిహార్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో కులాల వారీగా రిజర్వేషన్ల పెంపుదల కోసం తయారు చేసిన రిజర్వేషన్ సవరణ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ బిల్లు ఆమోదం పొందడంతో బిహార్‌లో రిజర్వేషన్ కోటా 65 శాతానికి 6లో

ఇక కేసీఆర్ మాజీ సీఎం

– 'మై డియర్ కల్వకుంట్ల కమీషన్ల రావు' అంటూ బండి వ్యాఖ్యలు

నిర్మల్ (ప్రశ్న న్యూస్) "మై డియర్ కల్వకుంట్ల కమీషన్ల రావు నువ్వు అధికారంలోకి రానే రావు. డిసెంబర్ 3 నుంచి కేసీఆర్ మాజీ సీఎం. ఎన్ని దుష్టపన్నాగాలు పన్నినా బీఆర్ఎస్ ఓటమి తథ్యం" అని బీజేపీ తెలంగాణ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. కేసీఆర్ హామీ ఇచ్చిన పని ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. గిరిజనులకే పోడుపట్టాలివ్వలేదని, గిరిజనేతరులకు పట్టాలంటే నమ్మేదెవరని అన్నారు. ఇరువర్గాల మధ్య కొట్లాట పెట్టేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా రమేశ్ రాథోడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా జన్నారంలో "సింహగర్జన" పేరుతో నిర్వహించిన బహిరంగ సభకు బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. "మై డియర్ కల్వకుంట్ల కమీషన్ రావు నువ్వు ఏం చేశావని బీఆర్ఎస్ కు ఓటేయాలి? కుంగిపోయిన కాళేశ్వరం చూద్దామంటే రావు. 317 జీ.ఓ వల్ల చనిపోయిన ఉద్యోగ కుటుంబాల దగ్గరికి రావు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వల్ల నష్టపోయిన విద్యార్థుల దగ్గరికీ రావు. ఉద్యోగుల సమస్యలపై చర్చలకు రావు. పోడు పట్టాల 6లో

గజ్వేల్, కామారెడ్డిలో కేసీఆర్ నామినేషన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం గజ్వేల్, మధ్యాహ్నం కామారెడ్డిలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. గజ్వేల్ లోని సమీకృత భవనంలో రిటర్నింగ్ అధికారికి 2 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం ప్రచారం వాహనం పై నుంచి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్ కామారెడ్డి చేరుకున్న ఆయన, బీఆర్ఎస్ నాయకులతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. ఆయన వెంట ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, సోమ భరత్ ఉన్నారు. 6లో

ఏపీలో 'వై ఏపీ నీడ్స్ జగన్' ప్రారంభం

– 'ప్రజా తీర్పు' కోసం జనంలోకి

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో మరో ముఖ్యమైన కార్యక్రమం ప్రారంభమైంది. 'వై ఏపీ నీడ్స్ జగన్'కు గురువారం నుంచి శ్రీకారం చుట్టారు. ప్రతి మండలంలో రోజుకొక సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పట్టణ ప్రాంతాల్లో కూడా రోజూ ఈ కార్యక్రమం జరగనుంది. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ ఈవో, పట్టణ ప్రాంతాల్లో అదనపు కమిషనర్ నోడల్ అధికారులుగా ఉంటారు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది కూడా పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ 19 వరకూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది. గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్, చర్చా వేదికలు నిర్వహించనున్నారు. ప్రభుత్వంలో జరిగిన మేలుపై 'ప్రజాతీర్పు' సర్వేతో కార్యక్రమాలు చేపడతారు. సచివాలయాల వద్ద రియల్ డెవలప్‌మెంట్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేస్తారు. మేనిఫెస్టోలోని అంశాల్లో దాదాపు 99.5 శాతం పూర్తి చేశామని వివరిస్తారు. ప్రభుత్వం నుంచి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి ఎలాంటి మేలు జరిగిందో ఈ కార్యక్రమంలో వివరిస్తారు. డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో ప్రభుత్వం ఏఏ పథకాలు అమలు 6లో

50 లక్షలతో దొరికిన వ్యక్తి నాపై పోటీ చేస్తాడా?

- మీరే బుద్ధి చెప్పలన్న సీఎం కేసీఆర్
- గుడ్డిగా ఓటెయ్యొద్దని హితవు
- గెలిపిస్తే కామారెడ్డిని బంగారుతునక చేస్తానన్న సీఎం

కామారెడ్డి (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కొత్త రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి, బీఆర్ఎస్ ను అస్థిర పర్చడానికి రేవంత్ రెడ్డి రూ.50 లక్షల నగదుతో అడ్డంగా దొరికిపోయాడని కేసీఆర్ విమర్శించారు. అలాంటి రేవంత్ రెడ్డి కామారెడ్డిలో తనపై పోటీకి దిగుతున్నాడని కేసీఆర్ ఆక్షేపించారు. దీనిపై కామారెడ్డి ప్రజలే బుద్ధి చెప్పాలని కేసీఆర్ కోరారు. కామారెడ్డిలో నామినేషన్ వేసిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. విచక్షణతో ఓటు వేయాలని ప్రజలను కోరారు. రైతు బంధు వద్దని, 24 గంటల కరెంటు వద్దని అనేవాడు కావాలా? రైతులను కడుపులో పెట్టుకొని చూసేవాడు కావాలా? అని అడిగారు. కామారెడ్డి నుంచి పోటీ చేయాలని గంప గోవర్ధన్ తనను చాలా సార్లు అడిగారని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. కామారెడ్డి నుంచి పోటీ 6లో

ఎర్రబెల్లి వల్లే జైలుకు పోయా

- ఓటుకు నోటు కేసు గురించి రేవంత్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- పాలకుర్తి ప్రచార సభలో కీలక విషయాలు వెల్లడి
- ఆయన వల్లే తాను జైలుకు వెళ్లానని ఆరోపణలు

జనగాం (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఇంట్రెస్టింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా ఇరు పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అయితే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై సీఎం కేసీఆర్‌తో పాటు గులాబీ నేతలంతా తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అందులో ముఖ్యంగా ఓటుకు నోటు కేసు లో అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తి ఇప్పుడు నీతులు చెప్తున్నాడంటూ బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలపై రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. పాలకుర్తి 6లో

టీడీపీ, జనసేన ఉమ్మడి పోరాట కార్యాచరణ

– సమన్వయ భేటీలో కీలక నిర్ణయాలు

విజయవాడ (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం– జనసేన సమన్వయ కమిటీ సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. త్వరలో జిల్లాల వారీగా ఉమ్మడి సభలు నిర్వహించాలని నిర్ణయించారు. చంద్రబాబు బెయిల్ విషయంలో మరింత క్లారిటీ వచ్చాక వివిధ ప్రాంతాల్లో ఉమ్మడి సభలు నిర్వహిస్తారు. ఆ ఉమ్మడి సభల్లో చంద్రబాబు – పవన్ పాల్గొంటారు. అమరావతిలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశాల్లో ఇక నుంచి ప్రతి 15 రోజులకోసారి సమన్వయ కమిటీ సమావేశం అవ్వాలని నిర్ణియంచుకున్నారు. వచ్చే సమావేశం జనసేన పార్టీ కార్యాలయంలో 6లో

కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా?

– రేవంత్ రెడ్డి ప్రజలను కొనలేరన్న కేటీఆర్

కొడంగల్ (ప్రశ్న న్యూస్) అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ అన్నారు. కొడంగల్ లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, కరెంట్ పోయిందని విమర్శించారు. కర్ణాటక రైతులు కొడంగల్ వచ్చి ధర్నాలు చేస్తున్నారని, అక్కడి ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించినందుకు చెంపలు వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 'తెలంగాణలో 24 గంటల విద్యుత్ కాదని 5 గంటలు విద్యుత్ ఇస్తామంటున్నారు. కొడంగల్ పేరును అంతర్జాతీయ స్థాయిలో చెడగొట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి. రూ.50 లక్షలతో అడ్డంగా దొరికారు. బీఆర్ఎస్ అభ్యర్థి 6లో

స్కిల్ కేసులో క్వాష్ పిటిషన్‌పై తీర్పుపై క్లారిటీ

- ఏపీ ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పిటిషన్
- ఈ నెల 30కు వాయిదా వేసిన సుప్రీం కోర్టు
- దీపావళి సెలవుల తర్వాత క్వాష్‌పై తీర్పు

న్యూఢిల్లీ/ అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ ఫైబర్ నెట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల 30కు వాయిదా వేశారు. ఫైబర్ నెట్ కేసులో ఈ నెల 30 వరకు చంద్రబాబుకు అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది. అలాగే దీపావళి సెలవుల తర్వాత స్కిల్ డెవలెప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్‌పై తీర్పును వెలువరిస్తామని ధర్మాసనం తెలిపింది. ఆరోగ్య కారణాలతో చంద్రబాబు ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నారని ఆయన తరఫు లాయర్‌లు కోర్టుకు తెలిపారు. ఏపీ సీఐడీ పోలీసులు తనపై నమోదు చేసిన ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. తన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ గత నెల 12న చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు అక్టోబరు 13, 17, 20వ తేదీల్లో ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. అయితే అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17–ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా తనపై కేసులు నమోదు చేయడాన్ని కొట్టేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ దీనికంటే ముందే విచారణలో ఉంది. అయితే ఆ కేసులో తీర్పు వెలువడిన తర్వాత ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తామని చెప్పి గత నెల 20న సుప్రీం వాయిదా వేసింది. సెక్షన్17–ఏ కేసులో తీర్పు ఈ నెల 7లోపు వెలువరిస్తామని.. ముందస్తు బెయిల్ కేసు విచారణను నవంబరు 9కి వాయిదా వేసింది ధర్మాసనం. 17–ఏ కేసులో తీర్పు వెలువరించేంత వరకూ ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయొద్దని.. ట్రయల్ కోర్టు ముందు హాజరుపరచడం కానీ 6లో

ఈ కౌంటర్ వాళ్లకేనా.?

- నిర్మల్ ప్రచార సభలో బండి సంజయ్
- సీఎం సీఎం అంటూ నినాదాలు చేసిన కార్యకర్తలు
- సీఎం సీఎం అన్నందుకే ఉన్న పోస్ట్ కూడా పీకేశింద్రు అన్న బండి
- కౌంటర్ ప్రజలకా, అధినాయకత్వానికా.?

నిర్మల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికల వేళ అక్కడక్కడా ఆసక్తికర సన్నివేశాలు, ఇంట్రెస్టింగ్ కామంట్లు వినిపిస్తున్నాయి. ఆ క్రమంలోనే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో బీజేపీ అభ్యర్థి రమేష్ రాథోడ్ నిర్వహించిన ప్రచార సభలో పాల్గొన్న బండి సంజయ్‌కు కార్యకర్తల నుంచి విశేష స్పందన లభించింది. సభలో మాట్లాటేందుకు బండి సంజయ్ రాగా ఆయనను చూసి సభలో పాల్గొన్న కార్యకర్తలు, అభిమానులంతా సీఎం, సీఎం అంటూ నినాదాలు చేయటం మొదలుపెట్టారు. ఆ నినాదాలతో బండి సంజయ్ ముఖంలో చిరునవ్వు విరబూసింది. అది చూసి ఇంకా గట్టిగా అరిచారు కార్యకర్తలు. దీంతో ఇక చాలు ఆపాలన్నట్టుగా సైగ చేశారు బండి సంజయ్. వారి అభిమానానికి మురిసిపోతూనే మైక్ తీసుకున్న బండి సంజయ్ "మీరు సీఎం సీఎం అంటే ఉన్న పోస్ట్ కూడా పీకేశింద్రు" అంటూ కౌంటర్ డైలాగ్ వేశారు. అయితే ఈ కౌంటర్ కార్యకర్తలకా లేకపోతే నాయకత్వానికా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న సమయంలో పార్టీని పరుగులు పెట్టించా అంటూ ఈమధ్యే ఓ కామెంట్ వదలగా దాని మీద కూడా చర్చ నడిచింది. అంటే తాన పోస్ట్ తీసేయటంపై బండి సంజయ్ ఒకింత అసంతృప్తితో ఉన్నట్టుగా బహిరంగంగా చెప్పకపోయినా ఇలాంటి వ్యాఖ్యల ద్వారా బయటపడుతోంది. నిజానికి బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పార్టీలో మంచి జోష్ వచ్చింది. కాగా ఆయనను తప్పించాకా ఆ జోష్ కాస్త చల్లబడింది. అయితే ఈ మధ్య బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం అంటూ కొత్త నినాదాన్ని తెర మీదికి తీసుకురావటంతో మళ్లీ ఆయన అభిమానులు, అనుచరుల్లో ఉత్సాహం వచ్చింది. అయితే సీఎం పోస్టు కోసం పోటీలో ఉన్న బీసీలు బండి సంజయ్, ఈటల రాజేందర్ కాగా పార్టీ సీనియార్టీ పరంగా చూస్తే బండి సంజయ్, రాజకీయ అనుభవం పరంగా చూస్తే ఈటల రాజేందర్‌కు ఛాన్స్ ఉంది. ఇదంతా పక్కన పెడితే ముందు తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడేంత మెజార్టీని బీజేపీ కూడబెట్టగలదా అన్నది ఇప్పుడు ప్రధాన అంశం. ఆలూ లేదూ సూలూ లేదు అల్లుని పేరు సోమలింగం అన్నట్టుగా ఇప్పుడే ఈ ముచ్చట్లేంది అంటూ మూతులు తిప్పుకుంటున్నారు కొందరు నేతలు. మరి చూడాలి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఎలాంటి ఫలితాలు ఇవ్వనున్నాయో.?

కేసీఆర్ అఫిడవిట్‌లో ఆసక్తికర విషయాలు

- గజ్వేల్, కామారెడ్డిలో నామినేషన్లు వేసిన కేసీఆర్ - కేసీఆర్ అఫిడవిట్‌లో ఆసక్తికర విషయాలు
- సొంతంగా కారు, ఒక గుంట భూమి కూడా లేదని వెల్లడి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) "నేను కూడా రైతునే.. ఈరోజుకు కూడా వ్యవసాయం చేస్తా. ఒకవేళ ఎన్నికల్లో ఓడిపోతే.. వెళ్లి వ్యవసాయం చేసుకుంటా." తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న ప్రచార సభల్లో రోజూ సీఎం కేసీఆర్ చెప్తున్న మాటలివి. తాను పెదకాపుగా చెప్పుకున్నే కేసీఆర్ పేరు మీద ఒక్క అడుగు భూమి కూడా లేదట. కారు పార్టీ అధినేతగా ఉన్న కేసీఆర్‌కు సొంత కారు కూడా లేకపోవటం గమనార్హం. ఇవన్నీ ఎవరో చెప్తున్న విషయాలు కాదండోయ్. ఎన్నికల అఫిడవిట్‌లో స్వయంగా కేసీఆర్ పేర్కొన్ని విస్తుపోయే విషయాలు. తెలంగాణ ఎన్నికల్లో నామినేషన్ల పర్వానికి రేపటితో గడువు ముగుస్తుండటంతో కేసీఆర్ గురువారం నామపత్రాలు దాఖలు చేసారు. ఒక్కరోజే తాను పోటీ చేస్తున్న రెండు నియోజకవర్గాలైన గజ్వేల్, కామారెడ్డిలో నామినేషన్లు వేశారు కేసీఆర్. అయితే ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ పేర్కొన్న విషయాలు చూస్తుంటే మాత్రం ఆశ్చర్యం కలగక మానదు. వ్యవసాయమే వృత్తిగా భావిస్తూ ఎక్కువ సమయం తన వ్యవసాయ క్షేత్రంలోనే గడిపే కేసీఆర్‌కు తన పేరు మీద ఎలాంటి భూమి లేకపోవటమనేది ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అలా అని కేసీఆర్‌కు ఆస్తులేమి లేవని కాదండోయ్. ప్రత్యేకంగా ఆయన పేరు మీద ఎలాంటి భూములు లేకపోయినా ఉన్న స్థలాలన్ని కుటుంబ ఉమ్మడి ఆస్తులుగా ఉన్నాయంట. కేసీఆర్ కుటుంబానికి మొత్తంగా 53.30 ఎకరాల సాగుభూములు, 9.36 కరాల మేర వ్యవసాయేతర భూములున్నట్టు పేర్కొన్నారు. కాగా 4 నెలల కిందే అంటే జులైలో మర్కూక్ మండలంలోని శివారు వెంకటాపురం గ్రామంలో 10 ఎకరాల సాగుభూమిని కేసీఆర్ కుటుంబం కొనుగోలు చేసింది. ఈ భూమి విలువ సుమారు రూ. 28.47 లక్షలుగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇవన్నీ కాకుండా కేసీఆర్‌కు రూ. 17.83 కోట్ల విలువైన స్థిర ఆస్తులు, రూ. 9.67 కోట్ల చరాస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇక ఆయన సతీమణి శోభ పేరు మీద రూ. 7.78 కోట్ల చరాస్తులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఇక ఉమ్మడి ఆస్తిగా రూ. 9.81 కోట్ల మేర చరాస్తులు ఉన్నట్టు పేర్కొన్నారు. మరోవైపు కేసీఆర్ పేరు మీద రూ. 17.27 కోట్ల అప్పు ఉండగా ఆయన కుటుంబానికి రూ. 7.23 కోట్ల అప్పులున్నట్టు అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. అయితే కేసీఆర్ పేరు మీద 9 బ్యాంక్ అకౌంట్లు, శోభ పేరు మీద 3 ఖాతాలు ఉన్నట్టు తెలిపారు. కాగా గడిచిన 5 సంవత్సరాలలో కేసీఆర్ దంపతుల బ్యాంకు డిపాజిట్లు మాత్రం రెట్టింపయ్యాయి. 2018 ఎన్నికల సమయానికి కేసీఆర్ పేరు మీద.. బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు, సేవింగ్స్ కలిపి మొత్తం రూ. 5.63 కోట్లు ఉండగా ఇప్పుడు ఆ మొత్తం రూ. 11.16 కోట్లయ్యింది. ఇక.. కేసీఆర్ చేతిలో ఇప్పుడు కేవలం 2 లక్షల 96 వేలు ఉన్నట్లు తెలిపారు. ఇక తన భార్య శోభ చేతిలో 2018 సమయంలో సుమారు రూ.94 వేల మేర నగదు ఉండగా ఇప్పుడు ఏకంగా రూ. 6.29 కోట్లఉ ఉన్నట్టు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే బంగారు ఆభరణాలు మాత్రం 2.8 కిలోలు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కేసీఆర్‌కు సొంతంగా కారు, ద్విచక్రవాహనం లేకపోయినా వ్యవసాయానికి వినియోగించే ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, జేసీబీల్లాంటి 14 వాహనాలున్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కాగా వీటన్నింటి విలువ సుమారు కోటీ 16 లక్షలుగా అఫిడవిట్‌లో కేసీఆర్ పేర్కొన్నారు. ఇక కేసీఆర్ మీద ఉద్యమం సమయంలో నమోదైన 9 కేసులున్నట్టు కేసీఆర్ తన నామపత్రాల్లో పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి అఫిడవిట్‌లో విస్తుపోయే విషయాలు

- రేవంత్ రెడ్డిపై 89 పెండింగ్ కేసులు - లక్షల విలువ చేసే 2 తుపాకులు - కోట్లలోనే అప్పులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రెండు చోట్ల నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన కొండంగల్ నుంచి రేవంత్ యథాతథంగా బరిలో ఉండగా, ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డి నుంచి కూడా ఆయన్ను ప్రత్యర్థిగా ఎదుర్కోబోతున్నారు. ఈ క్రమంలోనే రెండు చోట్ల రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

ఈ సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో రేవంత్ రెడ్డి తన ఆస్తులు, అప్పులు, తనపై ఉన్న కేసుల వివరాలను పేర్కొన్నారు. అఫిడవిట్ లో పేర్కొన్న వివరాల ప్రకారం.. రేవంత్ రెడ్డిపై వివిధ కేసులు 89 పెండింగ్ లో ఉన్నాయి. వీటిలో ఎక్కడా దోషిగా తేలలేదు. ముఖ్యంగా రెండు తుపాకులు, రెండు కార్లు ఉన్నాయి. ఈ రెండు కార్లలో ఒకటి సెకండ్ హ్యాండ్ కారు. వ్యక్తిగత, కుటుంబ ఆస్తుల్లో భాగంగా రేవంత్ రెడ్డి దగ్గర.. రూ.5,34,000 నగదు ఉన్నట్లు అఫిడవిట్ లో ఉంది. రేవంత్ రెడ్డి, ఆయన భార్య గీత పేర్ల మీద కలిపి ఉన్న స్థిర, చరాస్తుల అన్నిటి ప్రస్తుత మార్కెట్ విలువ రూ.30,95,52,652గా వివరించారు. ఇంకా రేవంత్ వద్ద రూ.2 లక్షల విలువ చేసే పిస్టల్ ఒకటి, రూ.50 వేల విలువ చేసే రైఫిల్ మరొకటి ఉన్నాయి.

అప్పులు కూడా

రేవంత్ రెడ్డి, భార్య గీత పేరు మీద మొత్తం కలిపి రూ.1,30,19,901 మేర అప్పులు ఉన్నట్లు అఫిడవిట్లో పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి వద్ద రెండు వాహనాల్లో ఒకటి హెూండా సిటీ కారు, రెండోది మెర్సిడిస్ బెంజ్ కారు. వాటిలో మెర్సిడిస్ బెంజ్ కారు సెకండ్ హ్యాండ్ కారు అని పేర్కొన్నారు. రేవంత్ భార్య దగ్గర 1,235 గ్రాముల బంగారం, వజ్రాల ఆభరణాలు ఉన్నాయి. వాటి విలువ రూ.83,36,000. దీంతో పాటు గీత వద్ద రూ.7,17,800 విలువైన 9,700 గ్రాముల వెండి, వెండి వస్తువులు కూడా ఉన్నాయి.

ముషీరాబాద్‌లో బీజేపీ గెలుపు ఖాయం : కిషన్ రెడ్డి

- బీజేపీ అభ్యర్థి పూస రాజుకు అపూర్వ స్వాగతం - రాంనగర్ గుండు నుంచి లోయర్ ట్యాంక్ బండ్ వరకు ర్యాలీ
- వేలాది కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేసిన పూస రాజు - ర్యాలీలో పాల్గొన్న ఓబీసీ మోర్చా నేషనల్ చీఫ్ డా కె.లక్ష్మణ్

ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్) ముషీరాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పూస రాజుకు మద్దతుగా నిర్వహించిన ర్యాలీకి అపూర్వ స్పందన వచ్చింది. ఈ మేరకు స్పందన చూస్తే ముషీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయంగా కనబడుతోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

పూస రాజును ఆశీర్వదించాలి : కిషన్ రెడ్డి

ఈసారి ముషీరాబాద్ ఎమ్మెల్యేగా పూస రాజును ఆశీర్వదించాలని కిషన్ రెడ్డి అభ్యర్థించారు. అనంతరం రాంనగర్ గుండు నుంచి లోయర్ ట్యాంక్ బండ్ తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ సాగిందన్నారు. ఈ నేపథ్యంలోనే ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూస రాజు నామినేషన్ ర్యాలీలో డా కె.లక్ష్మణ్ తో కలిసి పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా కొనసాగుతున్న పూస రాజు, ఇదే సమయంలో కేంద్ర పాలిత ప్రాంతం అండమాన్ అండ్ నికోబర్ కో కన్వీనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల రాళ్ల యుద్ధం

రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ , కాంగ్రేస్ పార్టీల మధ్య రాళ్ళ యుద్ధం జరిగింది. గురువారం నాడు నియోజకవర్గంలో ఒకే సారి కాంగ్రేస్ పార్టీ , బి ఆర్ ఎస్ పార్టీల భారీ ర్యాలీలు తీయడంతో వివాదం మొదలయింది. ర్యాలీ వెళ్తుంటే ఒక పార్టీ పై మరొక పార్టీ నాయకులు , కార్యకర్తల పై రాల్లు విసుకురుకున్నారు. ఘటనలో ఇరుపార్టీల నాయకులకు కార్యకర్తల కు తీవ్ర గాయాలు అయ్యాయి. కొందరు పోలీసులకు కుడా గాయాలయినట్లు సమచారం.

ఆర్మూర్ కేటీఆర్ పర్యటనలో అపశ్రుతి

నిజామాబాద్ నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో కేటీఆర్ పర్యటనలో అపశ్రుతి నెలకొంది, స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ప్రచార రథం పై కేటీఆర్ వెళుతునప్పుడు డ్రైవర్ ఒక్కసారిగా బ్రేకులు వేసాడు. దాంతో వ్యాన్ పైనుంచి కేటీఆర్, ఎంపీ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ముందురు జారి పడ్డారు. మంత్రి కి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం

ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట

మదనపల్లె దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి ప్రజల ఆరోగ్యం కోసం ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన తనయుడిగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పది అడుగులు ముందుకు వేసి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే నవాజ్ భాషా తెలియజేశారు. నేడు అన్నమయ్య జిల్లా మదనపల్లి మున్సిపాలిటీ నందు జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమంలో భాగంగా జడ్పీ ఉన్నత పాఠశాల లో బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ చైర్మన్ షమీంఅస్లాం, డిఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రమీళ, వైస్ చైర్మన్లు జింకా వెంకటాచలపతి, నూర్‌అజామ్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు ప్రజా ఆరోగ్యం, సంక్షేమంపై దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రజలకు సైతం ఉచిత వైద్యం అందాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. రానున్న సాధారణ ఎన్నికల్లో ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకొని, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సురక్ష ముగింపు కార్యక్రమం ర్యాలీ

మదనపల్లె జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నవాజ్ భాషా ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నేడు మదనపల్లె మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఈ ర్యాలీని ఎమ్మెల్యే నవాజ్ భాషా, ఆర్డీఓ మురళి కలిసి ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. పట్టణ పురవీధుల మీదుగా ఈ ర్యాలీ జడ్పీ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన బహిరంగ సభకు చేరుకుంది.

ఆర్హులయిన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తాం

- అల్ పార్టీ మీటింగ్ లో సీటి ఈఆర్వో నాగ నరసింహరావు

కాకినాడ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తామని కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్ఓ,కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం జరిగింది. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ- 2024 లో భాగంగా వచ్చిన దరఖాస్తులు, పరిష్కారాలను హాజరైన నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా ఈఆర్వో నాగ నరసింహారావు మాట్లాడుతూ ఈ నెల 4,5 తేదీలలో జరిగిన ఓటరు నమోదు ప్రత్యేక శిబిరంలో ఫారం 6,7,8 ద్వారా కొత్త ఓట్ల నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపులకు సంబంధించి 1881 దరఖాస్తులు వచ్చాయన్నారు. గతంలో సుమారు 80 వేల దరఖాస్తులు రాగా 56 వేల దరఖాస్తులను ఇప్పటికే పరిష్కరించామన్నారు. ప్రత్యేక శిబిరాల్లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణంగా పరిశీలించిపరిష్కరిస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నదే లక్ష్యమన్నారు. జనవరి 5వ తేదీన ఓటర్ల తుది జాబితా ప్రచురితమయ్యాక కూడా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు నూతన దరఖాస్తులను స్వీకరిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు(వైయస్సార్సీపి), తుమ్మల రమేష్(టిడిపి), అప్పారావు(బీఎస్పీ), అచ్యుతరామరాజు (అమ్ ఆద్మీ పార్టీ), డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఏఈఆర్వో లు సీతాపతి, మురళీకృష్ణ, హరిదాసు, నాగశాస్త్రులు, జాన్బాబు, వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం జరిగింది. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ- 2024 లో భాగంగా వచ్చిన దరఖాస్తులు, పరిష్కారాలను హాజరైన నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా ఈఆర్వో నాగ నరసింహారావు మాట్లాడుతూ ఈ నెల 4,5 తేదీలలో జరిగిన ఓటరు నమోదు ప్రత్యేక శిబిరంలో ఫారం 6,7,8 ద్వారా కొత్త ఓట్ల నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపులకు సంబంధించి 1881 దరఖాస్తులు వచ్చాయన్నారు. గతంలో సుమారు 80 వేల దరఖాస్తులు రాగా 56 వేల దరఖాస్తులను ఇప్పటికే పరిష్కరించామన్నారు. ప్రత్యేక శిబిరాల్లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణంగా పరిశీలించిపరిష్కరిస్తామన్నారు.

చంద్రబాబుకే గ్యారంటీ లేదు

- ఎమ్మెల్యే కన్నబాబు

కాకినాడ కాకినాడ రూరల్ శాసనసభ్యులు కుర సాల కన్నబాబు ఆయన క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలను సిఎం జగన్ కలుపుకుని వెళ్ళున్నారనీ, రేపటి నుండి ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి ప్రజలకు వివరించేందుకు క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్యకు వెళ్తున్నామని అన్నారు. చంద్రబాబు కోసం అబద్దాలు చెప్పి ఎల్లో మీడియా ప్రజల్ని భ్రమల్లోకి తీసుకువెళ్లాలనీ విమర్శించారు. జగనే ఎందుకు కావాలి అని చెప్పకపోతే చంద్రబాబు చెప్పే అబద్ధాలు నిజం అని ప్రజలు నమ్ముతారన్నారు. చంద్రబాబు ను అరెస్ట్ చేస్తే భూకంపం వస్తుందని టిడిపి బిల్డప్ ఇచ్చిందనీ, చంద్రబాబు మహత్మగాందీ అన్నంత బిల్డప్ ఇచ్చారన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయితే టిడిపిలో చిన్న ప్రకంపనం కూడా రాలేదన్నారు. చంద్రబాబుకే గ్యారెంటీ లేదు, వచ్చి ఎవరికి గ్యారెంటీ ఇస్తాడన్నారు. గవర్నర్ కు కూడా అబద్దాలు చెబుతున్నారనీ తెలిపారు. ఈఎస్ఐ స్కామ్ లో వందల కోట్లు లాగేసినా అరెస్ట్ చేయ్యకుడదా?తాగుబోతులకు మంచి బ్రాండ్ లు దొరకడం లేదని టిడిపి భాధపడుతుంది. చేసేదంతా టిడిపి చేసి ఆ బురదను ఎదుట వాళ్ళ మీద చల్లుతుందన్నారు. చంద్రబాబు కు ఎప్పుడు దృష్టి లోపం ఉంది. అందుకే పేదల పక్షం వైపు చూడలేకపోయాడన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

మేడ్చల్ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ డివిజన్ హాఫీస్ పేట ప్రేమ్ నగర్ లో గాంధీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల్లో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. న్యూ హాఫీస్ పేట కోర్టు వివాదలో ఉన్నప్పటికీ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని దృక్పథంతో రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తి చేయటం జరిగిందని ఆయన చెప్పారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలల్లో చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. ప్రజలందరూ 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. మహిళలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్. మహిళలకు పెన్షన్. పేద మధ్యతరగతి కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడంతోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం మేనిఫెస్టోని తయారు చేసిందని చెప్పారు. మేనిఫెస్టో ప్రకటించిన హామీలుగా కాకుండా ప్రజలకు అవసరాలకు అనుగుణంగా అనేక హామీలను అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయముతో ఉందని గాంధీ వివరించారు. పాదయాత్రలో ఎమ్మెల్యే గాంధీకి మహిళలు హారతులతో స్వాగతం పలికారు.

పొంగులేటిపై ఐటి దాడులు బాధాకరం

: టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

దాడులతో కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరు

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఆదాయపన్ను శాఖ దాడులు జరగడంతో విస్మయం చెందానని కాంగ్రెస్ నాయకులను ఇలా దాడులతో భయపెట్టి ఎన్నికల్లో గెలవకుండా అడ్డుకోలేరని బిఆర్ఎస్ పార్టీపై టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ ఐటి దాడులను ప్రజాస్వామ్య వ్యతిరేకమని తమకు అడ్డుగా ఉన్నవారిపై కక్ష సాధించెందుకు, వారిని మానసికంగా దెబ్బ తీసేందుకు ఉద్దేశపూర్వకంగా ప్లాన్ చేసి చేస్తున్న ఈ దాడులు కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేవన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యర్థులను వేధించడానికి తన అధికారాలను దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఓడిపోతామన్న భయం కెసిఆర్ లో మొదలైందని అందుకే ప్రజాక్షేత్రంలో మమ్మల్ని ఎదుర్కొనే ధైర్యం లేక మానసికంగా వేధించేందుకు ఐటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తనకు టికెట్ రాకపోవడం కన్నా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఐటీ దాడుల పేరుతో బిఆర్ఎస్ కుట్ర చేస్తున్న ఘటన తనను ఎక్కువ బాధపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమాల పేరిట భారీ ర్యాలీలు చేస్తు, వేలాదిమందిని వెంటేసుకుని తిరుగుతూ మందు, డబ్బులు పంపిణీ చేస్తున్న అధికార పార్టీ అసెంబ్లీ అభ్యర్థులపై దాడులు జరిపే దమ్ముందా అంటు ఐటి శాఖ అధికారులను ప్రశ్నించారు. ఈవిలేకరుల సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీమ్ పాషా, సుజాతనగర్ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లోసెట్టి నాగార్జున, సుజాతనగర్ ఓబిసి మండల అధ్యక్షుడు కసనబోయిన లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల చిన్నరాములు, చిమట చంద్రయ్య, చిమట నాగేశ్వరరావు,చిమట సూరయ్య, వనపర్తి ముత్తయ్య, ఎస్టీ సెల్ నాయకులు అజ్మీర అమ్మ, బానోత్ సంతోష్, భుక్యా రాందాస్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తేజవాత్ శ్రీనివాస్, మురిపేటి గణేష్, వెంపటి శ్రీ కుమార్, మొగిలి వెంకన్న, ఇనుముల నాగేశ్వరావు, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఈడీ దాడులు..!!

- ఈడి దాడులతో పొంగులేటిని బయపెట్టలేరు.

- వైరా అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్.

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం తధ్యమని గ్రహించే కాంగ్రెస్ నేతలపై ఈడీ, దాడులను బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నేతలు చేయిస్తున్నారని వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ. పెను తుపాన్ లా కాంగ్రెస్ విజృంభిస్తుందన్నారు. ఆత్మ గౌరవం కోసమే కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీద ఫోకస్ చేసి ఈడి దాడులు చేస్తున్నాయని అన్నారు. పొంగులేటిని దాడులతో బయపెట్టి ఎన్నికల్లో గెలవకుండా అడ్డుకోలేరని బిఆర్ఎస్, బీజేపీ పార్టీలపై రాందాస్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యర్థులను వేధించడానికే అధికార దుర్వినియోగం చేస్తోందని, ఓడిపోతామనే భయం కెసిఆర్ లో మొదలైందని అందుకే ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక మానసికంగా వేధించడానికి ఈడి దాడులకు పాల్పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఫలితాలను ముందే ఊహించి ఈ దాడులు చేస్తున్నాయని తెలిపారు బీఆర్ఎస్, బీజీపీ లు కలసి ఈ దాడులు చేస్తున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది అనడానికి ఇదే నిదర్శనమన్నారు.

ఎంఆర్పిఎస్ లో విషాదం..!!

- మందుల ప్రభాకర్ మాదిగ అకాల మరణం బాధాకరం..

- ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు చంగల గురునాధం

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకత్వంలో విషాదం నెలకొంది. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం అడవిమద్దులపల్లి గ్రామ నివాసి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకత్వంలో రాష్ట్ర కార్యదర్శి గా పనిచేసిన మందుల ప్రభాకర్ మాదిగ అకాల మరణం చెందినాడు. ఆయన మృతిపై ఎంఆర్పిఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు చెంగల గురునాధం మాదిగ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు రాష్ట్ర కార్యదర్శి మందుల ప్రభాకర్ మాదిగ అకాల మరణం బాధాకరం. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా. ఆయన ఎంఆర్పిఎస్ రాష్ట్ర అభివృద్ధికి ప్రభాకర్ మాదిగ విశేషంగా కృషి చేశారు. ఎంఆర్పిఎస్ పటిష్టతకు పాటుపడ్డారు. ఆయన మృతి ఎంఆర్పిఎస్ కి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నా' అంటూ గురునాధం మాదిగ ఓ ప్రకటన విడుదల చేశారు.

జిల్లాకు విచ్చేసిన పోలీస్ అబ్జర్వర్ వినిత సాహు

పుష్పగుచ్చం అందజేసి జిల్లాకు ఆహ్వానించిన ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం రోజున పోలీస్ అబ్జర్వర్ గా జిల్లాకు విచ్చేసిన పోలీస్ అబ్జర్వర్ వినిత సాహుకి పంచాయితీ రాజ్ గెస్ట్ హౌస్ లో స్వాగతం పలికిన ఎస్పీ అఖిల్ మహాజన్ అనంతరం జిల్లా శాంతిభద్రతల నిర్వహణ, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్పోస్టులు, ఇప్పటివరకు జిల్లా నందు పట్టుబడిన అక్రమ సరుకు, డబ్బు, మద్యం, ఎన్నికల సమయంలో కేంద్ర బలాగాల వినియోగింపు, సమస్యత్మక ప్రాంతాలు పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై పోలీస్ అబ్జర్వర్ కి జిల్లా ఎస్పీ వివరించారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు ఉన్నారు.

ముషీరాబాద్‌లో జోరందుకున్న నామినేషన్‌ల పర్వం

నామపత్రాలు దాఖలు చేసిన ముఠా గోపాల్, పూస రాజు

బీఆర్ఎస్ తరపున ముఠా గోపాల్, బీజేపీ పక్షాన పూస రాజు

బస్తీల్లో హోరెత్తిన కమలం, గులాబీ శ్రేణుల ర్యాలీలు

ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలో అభ్యర్థులు జోరుగా నామినేషన్లు వేశారు. ఈ మేరకు అధికార బీఆర్ఎస్ తరపున ముఠా గోపాల్ నామినేషన్ వేశారు. స్థానిక మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, భారీ ర్యాలీగా వెళ్లిన ముఠా గోపాల్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందించారు. మరోసారి తననే గెలిపించాలని కోరారు. పూస రాజు గెలుపు ఖాయం : కిషన్ రెడ్డిమరోవైపు బీజేపీ పార్టీ పక్షాన ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పూస రాజు నామపత్రాలను దాఖలు చేశారు. ఇక బీజేపీ నుంచి పూస రాజు రాంనగర్ గుండు నుంచి లోయర్ ట్యాంక్ బండ్ తహసీల్దార్ కార్యాలయం వరకు సాగిన ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూస రాజు నామినేషన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ఓకు నామపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. ర్యాలీకి వచ్చిన స్పందన చూస్తే ముషీరాబాద్ బీజేపీ గెలుపు ఖాయంగా కనబడుతోందని ధీమా వ్యక్తం చేశారు.

గంగాపురిలో కాంగ్రెస్ నాయకుల

గడపగడపకు ప్రచారం

ఆరు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం

మంథని (ప్రశ్న న్యూస్) మంథని మునిసిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు గౌతమి నగర్ (గంగాపురి) గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృత ప్రచారం చేశారు. గ్రామంలో గడప గడపకు తిరుగుతూ 6 గ్యారంటీల కరపత్రాలను అందజేశారు. ఒక్కో పథకం గురించి మహిళలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. శ్రీధర్ బాబును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన నాగినేని జగదీశ్వరరావు

వికలాంగుల హక్కుల సాధనకై ఎమ్మెల్యేగా గెలిపించండి

మంథని(ప్రశ్న న్యూస్) మంథని నియోజక వర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తారం మండలానికి చెందిన వికలాంగుల హక్కుల పోరాట ప్రతినిధి నాగినేని జగదీశ్వర్ రావు గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా మంత్రపురి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మంథని నియోజక వర్గంలో ఉన్న వికలాంగులకు విద్య, వైద్యం, ఉద్యోగ రంగాలలో ప్రాధాన్యం లభించడం లేదని అన్నారు. తెలంగాణలో వికలాంగులు 16 శాతం మంది ఉన్నారని వారిని ఇంతకాలం పాలకులు ఓట్ల యంత్రాలుగానే వాడుకున్నారని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధి రంగాలలో వికలాంగులకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో చిన్న చూపుకు గురవుతున్న వికలాంగులకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలలో మార్పులు రావాలని కోరారు. స్థానిక సంస్థల నుండి చట్టసభల వరకు రాజకీయ రిజర్వేషన్ వెంటనే కల్పించాలని దీనితోనే వికలాంగుల యొక్క ఆత్మ గౌరవం నిలబడుతుందని అన్నారు. 2016 వికలాంగుల చట్టం పూర్తిస్థాయిలో అమలు పరచకపోవడంతో సమాన అవకాశాలు సానుకూల వాతావరణం విద్య పౌరునికి ఉండే ప్రాథమిక హక్కులు అందడం లేదని విచారం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలుపరచాలని డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలోని వికలాంగులు, వికలాంగుల కుటుంబాలు సకలాంగులు తనకు మద్దతు పలికి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనను శాసనసభ్యునిగా గెలిపిస్తే మంథని నియోజక వర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అలాగే వికలాంగుడినైన తాను వికలాంగుల బాధలు సమస్యలు తనకు తెలుసునని వికలాంగుల హక్కుల కోసం ప్రత్యేక చొరవ చూపి చట్టసభల్లో పోరాడి ప్రభుత్వాన్ని నిలదీస్తానని హామీ ఇచ్చారు. వికలాంగుల ఆత్మ గౌరవం కోసం ఎంత దూరమైన వెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రావు మద్దతుదారులు, యువకులు పాల్గొన్నారు.

బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన

అక్కేపల్లి మాజీ ఉపసర్పంచ్

మంథని (ప్రశ్న న్యూస్)అక్కేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పెయ్యాల కుమార్ సంధ్య దంపతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధ సది, పెయ్యాల నారాయణ,సిద్ధ కోటేష్, పెయ్యాల శ్రీకాంత్, పెయ్యాల సాయి కుమార్, పెయ్యాల ఓదెలు, పొయిల వెంకటి గార్లు గురువారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంథని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఉప్పల్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో

నామినేషన్ వేసిన బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి , కాప్రా ,ఏ.ఎస్.రావు నగర్, చర్లపల్లి, మల్లాపూర్, నాచారం డివిజన్ ప్రజలను కలుస్తూ, తన అభిమానుల ఆత్మీయ కరచాలనాలతో, కార్యకర్తల శాలువా సత్కారాలతో, మహిళా కార్పొరేటర్ల మంగళ హారతుల దీవెనలతో, గులాబీ పూలు జల్లుతూ, పూలమాలలు వేసి, వీర తిలకం దిద్ది, మంగళ హారతులిస్తూ, జై బిఎల్ఆర్ అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ

విజయోస్తంటూ దీవించి..

ప్రజాశీర్వాదంతో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, జేరిపోతుల ప్రభుదాస్ తో కలిసి, ఉప్పల్ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో శుభ ముహూర్తాన ఉదయం 11:40 నిముషాలకు బండారి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తనని నిండు మనస్సుతో దీవించిన ఓటర్ల ఆశీర్వదాలతో, మహిళా సోదరీమణుల దీవెనలతో, ఒక పండుగ వాతావరణంలో నామినేషన్ వెయ్యడం చాల సంతోషంగా ఉందంటు, అందరి మద్దతుతో ఉప్పల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిచి, గులాబీ జెండాను ఎగరేస్తామని బండారి లక్ష్మారెడ్డి గెలుపు ధీమా వ్యక్తం చేశారు.

శ్రీధర్ బాబు తరపున నామినేషన్ దాఖలు చేసిన చొప్పరి సదానందం

మంథని (ప్రశ్న న్యూస్)మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు తరుపున నామినేషన్ వేసిన డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, నామినేషన్ పత్రాలను మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమాన్ నాయక్ కు అందజేసినారు వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్,ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మోహన్ శర్మ ఉన్నారు.

భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేసిన

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్

ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) ఎల్ బి నగర్ నియోజకవర్గంలో మధు యాష్కీ గౌడ్ నామినేషన్ సందర్భంగా వేల సంఖ్యలో బైకులు, కార్లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం నుండి శాంతినగర్,వనస్థలిపురం, బి.యన్.రెడ్డి ,హస్తినాపూర్ ఎక్స్ రోడ్, సాగర్ రింగ్ రోడ్డు , ఎల్బీనగర్ ఎక్స్ రోడ్ , అష్టలక్ష్మి టెంపుల్ రోడ్డు మీదుగా యాత్ర కొనసాగింది. అధిక సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఈ సందర్భంగా హయత్ నగర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సుధీర్ రెడ్డి అభివృద్ధి అనే వంకతో తన సొంత ఆస్తులను కాపాడుకోవడం కోసం పార్టీ మారి నియోజకవర్గ ప్రజల ఓట్లను కెసిఆర్ ఘడీల దగ్గర తాకట్టు పెట్టిన దొంగ సుధీర్ రెడ్డి అని అన్నారు. ఈ అవినీతి ఆర్థిక నేరగాడైన సుధీర్ రెడ్డి ని ఎల్ బి నగర్ నియోజకవర్గం నుండి తరిమి కొట్టి,మన నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని మధు యష్కి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్,జీ హెచ్ ఎమ్ సి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, తీన్మార్ మల్లన్న, సిపిఐ పార్టీ నియోజకవర్గ సెక్రటరీ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి నియోజకవర్గ స్థాయి సీనియర్ నాయకులు,పలు డివిజన్ ల అధ్యక్షులు,సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధం సంఘ నాయకులు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు వేయిల సంఖ్యలో పాల్గొన్నారు.

భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ గురువారం నల్లగండ్ల మల్లన్న దేవాలయం, హైదరనగర్ జయదుర్గ మైసమ్మ ఆలయంలో నామినేషన్ పాత్రలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హైదర్ నగర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అటు నుండి మియాపూర్,చందానగర్, లింగంపల్లి మీదుగా జోనల్ కార్యాలయానికి పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి మార్గమధ్యలో చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళు లర్పించారు.అక్కడి నుండి లింగంపల్లి తరానగర్ లోని తుల్జా భవానీ ఆలయంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి కి నామినేషన్ పత్రాలను అందించి నామినేషన్ వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని స్పష్టం చేశారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూస్తానని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.కార్యక్రమంలో హఫీజ్ పెట్ కార్పొరేటర్ శ్రీ పూజిత జగదీశ్వర్ గౌడ్,మాజీ కార్పోరేటర్ భాను ప్రసాద్, హైదరనగర్ మాజీ కార్పొరేటర్ జానకి రామరాజు,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, బూత్ కమిటీ సభ్యులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి

-ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ శ్రేణులు

శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ దేవాలయంలో కొండాపూర్ కార్పొరేటర్ హామీద్ పటేల్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల,అభ్యర్థి గాంధీతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అటునుండి ప్రేమ్ నగర్ ఏ బ్లాక్, ప్రేమ్ నగర్ బి బ్లాక్,మార్తాండ్ నగర్,హనీఫ్ కాలనీలలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, కేటీఆర్ ల సహకారంతో అభివృద్ధి,సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తధ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఎస్పీ పార్టీ అభ్యర్థి చల్ల నారాయణరెడ్డి

నామినేషన్ దాఖలు చేసినారు

మంథని(ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గానికి చెందిన కాటారం పిఏ ఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి నామినేషన్ పత్రాలను మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమాన్ నాయక్ కు అందజేసినారు వారి వెంట అతని సతీమణి చల్ల సుజాత తన కుమారుడు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధు తరఫున

నామినేషన్ దాఖలు చేసిన పుట్ట శైలజ

మంథని(ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్ తరఫున నామినేషన్ పత్రాలను పుట్ట శైలజ మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమాన్ నాయక్ కు అందజేసినారు ఆమె వెంట మబ్బు ఓదమ్మ కొత్త రమాదేవి అనిత రఘు ప్రసాద్ పాల్గొన్నారు

కూకట్పల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా

బండి రమేష్ నామినేషన్

తెలంగాణ బోనాలు, కళాకారులసందడి, అశ్వాలతో మార్మిస్ట్

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని కూకట్పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ స్పష్టం చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అవినీతిని ఎండ కట్టేందుకు ప్రజలు తమ ఓటు హక్కుతో సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా బండి రమేష్ ఓటర్లకు పిలుపునిచ్చారు. నామినేషన్ దాఖలు చేసేందుకు బయలుదేరిన ఆయనకు జనం తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన బోనాలతో స్వాగతం పలికారు. మరోవైపు అశ్వాల పైన పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి కూకట్పల్లి సర్కిల్ ఆఫీస్ కు చేరుకొని నామినేషన్ రిటర్నింగ్ ఆఫీసర్ కి అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోందని, మార్పు కచ్చితంగా వస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నియోజకవర్గంలో అటు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అవినీతిని ఎండగట్టేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎన్నుకుంటారని ఈ సందర్భంగా జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ప్రజలు ఆదరించి ఓట్లు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు.బోయిన్పల్లి డివిజన్ నుండి టీపీసీసీ సెక్రటరీ దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో సుమారు 500 పైచిలుకు కార్యకర్తలు నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ యాదవ్, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థిగా రవికుమార్ యాదవ్

- ఎట్టకేలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిని ప్రకటించిన బిజెపి అధిష్టానం

శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీజేపీ మొదటి లిస్ట్ నుండి ఇప్పటివరకు అభ్యర్థి విషయం లో కొనసాగిన ఉత్కంఠకు గురువారంతో తెరపడింది. నిన్నటి వరకు శేరిలింగంపల్లి టికెట్ ను జనసేన కు ఇస్తున్నట్లు ప్రచారం జరగగా ఎట్టకేలకు బిజెపి పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతి యాదవ్ తనయుడు ఎం రవి కుమార్ యాదవ్ కి వరించింది. శేరిలింగంపల్లి బీజేపీ సీనియర్ నాయకులు రవికుమార్ యాదవ్ కు అధిష్టానం నుండి పిలుపు రావడంతో ఆ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున రవికుమార్ ఇంటికి చేరుకొని పెద్ద పెట్టిన నినాదాలు చేస్తూ,అనుచరుల సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అవినీతి కేసీఆర్ ప్రభుత్వానికి గద్దెదించేందుకు శేరిలింగంపల్లి నుండి ఆయన పతనం మొదలవుతుందన్నారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్ దక్కకుండా అఖండ మెజారిటీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెడతానన్నారు.

కూకట్ పల్లి లో నామినేషన్ దాఖలు చేసిన మాధవరం కృష్ణారావు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి ఎమ్మెల్యే భారాసా అభ్యర్థి మాధవరం కృష్ణారావు నివాసంలో తన తల్లి దీవెనలు తీసుకుని, కే పి హెచ్ బి కాలనీ వినాయక, హనుమాన్ దేవాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం క్రైస్తవ మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే నియోజకవర్గంలోనే అతిపెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కూకట్పల్లి పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరిన ఆయన వేలాదిమంది పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని ,రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్సీ నవీన్ రావు, బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబియా గౌస్, ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్ కుమార్ తో కలిసి మాధవరం కృష్ణారావు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేసిఆర్ ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి తమ గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గం లో చెరువుల పునరుద్ధరణ కోసం సుమారు 1000 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని, ఇప్పటికే 80 శాతం పూర్తి చేయగా మరోసారి తనను ఆశీర్వదిస్తే 100% చేస్తానని హామీ ఇచ్చారు, నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యను కూడా పూర్తిస్థాయిలో తీర్చమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో 9 డివిజన్ల నుండి కార్యకర్తలు,నామినేటెడ్ పదవులు పొందిన చైర్మన్లు,మాజీ చైర్మన్లు ర్యాలీలో పాల్గొన్నారు. బోయినపల్లి డివిజన్ నుండిసుమారు1000 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు మాధవరం కృష్ణారావుకు మద్దతు తెలిపి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు..

119 బోయినపల్లి నుంచి మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు, బిఆరెఎస్ సినియర్ నాయకులు బలరాం, కూకట్పల్లి మైనారిటీ అధ్యక్షుడు,డివిజన్ అధ్యక్షులు ఇజాజ్, ఇర్ఫాన్, ఎస్సీ సెల్ బుర్రి యాదగిరి, జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, మట్టి శీను,బోయిన్పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ,బోయిన్పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాలరాజ్, కూకటిపల్లి నియోజకవర్గం కార్మిక విభాగం కార్యదర్శి పోచయ్య కుర్మ, అయిలీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ బి నగర్ లో నామినేషన్ వేసిన చేసిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) ఎల్ బి నగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా సతీమణి కమల సుధీర్ రెడ్డి తో కలిసి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం,దిల్సుఖ్ నగర్ సాయిబాబా దేవాలయం, కొత్తపేట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మాతృమూర్తి చంద్రకళ ఆశీర్వాదం తీసుకొని ఎల్ బి నగర్ జి హెచ్ ఎమ్ సి జోనల్ కార్యాలయంలో తన ఎన్నికల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారినికి అందజేశారు.ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తో పాటు మరికొందరు ముఖ్య నేతలు, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం,సీనియర్ నాయకులు, ముద్దగోని రామ్మోహన్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు ఈశ్వరమ్మ యాదవ్,కొప్పుల విఠల్ రెడ్డి,గజ్జల మధుసూదన్ రెడ్డి,ఆడాల రమేష్,వేమిరెడ్డి నర్సింహారెడ్డి తో కలిసి నామినేషన్ వేయడం జరిగింది.

పఠాన్ చెరులో నామినేషన్ల జోరు పోటా పోటీగా ర్యాలీలు

బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి భారీ కార్ల ర్యాలీ

బుల్డోజర్లతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసిన బిజెపి అభ్యర్థి నందీశ్వర్ గౌడ్

బీ ఫామ్ అందకుండానే కాంగ్రెస్ నుండి ఇద్దరి నామినేషన్

పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) పటాన్ చెరు లో గురువారం ఒక్కరోజే 13 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగింది. ప్రధాన పార్టీ అభ్యర్థులు భారీ ర్యాలీ లతో హంగామా చేస్తూ నామినేషన్ లు వేశారు. పటాన్ చెరు బీ అర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి గణేష్ గడ్డ నుంచి భారీ కార్ల ర్యాలీ తో పటాన్ చెరు చేరుకుని గూడెం మహిపాల్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి యాదమ్మ నామినేషన్ వేశారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ వినూత్న రీతిలో బుల్డోజర్ల తో ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ తరపున కాట శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ ను ఆయన సతీమణి కాట సుధా రాణి అధికారులకు అందించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ సైతం నామినేషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. సీపీఎం నుంచి జొన్నల గడ్డ మల్లికార్జున రావు, తెలంగాణ ప్రజాశక్తి పార్టీ నుంచి కొత్త బలిజ బస్వరాజ్, ఇండియా ప్రజాబందు పార్టీ నుంచి తంగడపల్లి పద్మారావు, గణ సురక్ష పార్టీ నుంచి మెట్ట పద్మతో పాటు ఇండిపెండెంట్లుగా కుంభ కాత్యాయణి, మన్నె రాములు, ఖాదీర్ మొహియుద్దీన్, పొనిగొటి అశోక్ నామినేషన్లు వేశారు. గురువారం నాడు మొత్తం 13 మంది నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి భావుజా వెల్లడించారు.

పెద్దపెల్లి జిల్లా ఫుట్బాల్ పోటీలలో

అర్వత సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

మంథని (ప్రశ్న న్యూస్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్వర్యంలో ఫూట్ బాల్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో మంథనిలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సత్య జిత్ నాగ ప్రజ్వల్, సీరాజ్ హుస్సేన్, రోహిత్ శర్మ రాష్ట్రస్థాయి లో అర్వత సాధించారు. ఈ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసినారు

కొలను వెంటే జనం

అశేష జనవాహిని మధ్య కొలన్ హన్మంత్‌రెడ్డి నామినేషన్ దాఖలు

డప్పు చప్పుళ్లు, నృత్యాలు, కోలాటాలతో మార్మోగిన కాంగ్రెస్ భారీ ర్యాలీ

జనసంద్రంగా మారిన కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారులు

ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేసిన కేహెచ్ఆర్

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) అభిమానం పెల్లుబికిన వేళ జన హృదయ నేతకు శుభాకాంక్షలు తెలిపేందుకు అశేషంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, అభిమానులతో ఒక్కసారిగా కుత్బుల్లాపూర్ జనసంద్రంగా మారింది. అశేష జనవాహిని మధ్య కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలను హన్మంత్‌రెడ్డి గురువారం భారీ ర్యాలీతో వెళ్లి జీహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్‌ను దాఖలు చేశారు. ముందుగా కుటుంబ సభ్యులతో పాటు లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో ఐడీపీఎల్‌లోని రాయల్ ప్యాలెస్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. కార్యకర్తలు భారీ జెండాలను చేబూని కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, రేవంత్‌రెడ్డి నాయకత్వం, కొలన్ హన్మంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి ప్రజానీకానికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కొలను హన్మంత్‌రెడ్డి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలను హన్మంత్ రెడ్డి వెంట తన కుటుంబ సభ్యులు, కే.ఎం ప్రతాప్, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, నర్సారెడ్డి భూపతి రెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, కేపీ విశాల్, శ్రావణ్ కుమార్, జహంగీర్ భాయ్, ఆర్. లక్ష్మి, జేమ్స్, శ్రీధర్ రెడ్డి, వీరేష్ గుప్తా, పెరికె శివ, వన్నీర్ గణేష్, పండరి, రెహమతుల్లా, సంతోష్ ముదిరాజ్, జాకీర్, జెస్సీ, లక్ష్మీనారాయణ, మధుసూదన్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కిరణ్, నర్సింగ్, దాబా శ్రీను, కిషోర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సాల్మన్ రాజు, కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ నియోజకవర్గంలో నామినేషన్లు

ఒకరి ప్రచార ఆర్భాటం, మరొకరు కళాకారుల సవ్వడి

రాజకీయ ప్రత్యర్థుల ఆలింగనం శుభాకాంక్షలు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నుండి బరిలో నిలిచిన ఇరువురు మహిళలు ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత వేలాది మందితో కలిసి ప్రచార హోర్భాటం చేస్తూ, వేలాదిమంది కార్యకర్తలు నాయకులతో కలిసి కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయానికి చేరుకొని రిటర్నింగ్ అధికారికి పత్రాలు అందజేసి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వెన్నెల కూడా తానేం తక్కువ కాదంటూ, తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని కళాకారుల దప్పు చప్పుళ్ళు దరువేస్తూ, కాలికి గజ్జె గట్టి ధూమ్ దాం కార్యక్రమంతో రిటర్నింగ్ కార్యాలానికి చేరుకొని నామినేషన్ సమర్పించారు.వెన్నెలతో పాటు స్థానిక నేతలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం లాస్య వెన్నెల ఇరువురు ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

విశ్వ రూప సభలో అందరి తలరాతలు మారుతున్నాయి కృష్ణమాదిగ

ధర్మాన్ని గెలిపించేందుకు,న్యాయాన్ని నిలబెట్టేందుకు విశ్వరూప సభ

నవంబర్ 11 పరేడ్ గ్రౌండ్ సభకు ప్రధాని మోది రాక

భారత ప్రధానమంత్రి ముందు మాదిగల విశ్వరూప సభ

ఇండ్లకు తాళాలు వేద్దాం జాతికోసం కదులుదాం

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే జాతికి వెయ్యేండ్ల భవిష్యత్తు ఉంటదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. రాబోయే తరాలకు బ్రతుకు నివ్వలంటే ధర్మాన్ని గెలిపించాలి,న్యాయాన్ని నిలబెట్టాలని అందుకోసం నవంబర్ 11న పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాదిగల విశ్వరూప సభకు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని బోయినిపల్లి బాపూజీ నగర్ బస్తీలో మాదిగల విశ్వరూప సన్నాహక సభ ఏర్పాటు చేయగా మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రిజర్వేషన్ల ఫలాలు న్యాయబద్ధంగా మనకు అందకపోవడం వలన విద్యా ఉద్యోగ సంక్షేమ రంగాల్లో తీరని నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.దశాబ్దాల తరబడి అన్యాయం జరిగిందని రుజువైన, ఆధారాలతో నివేదికలు సమర్పించిన ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మాదిగలకు న్యాయం జరగాలనిదశాబ్దాలుగా పోరాడుతున్నా పాలకులకు మాదిగ జాతి పట్ల చిత్తశుద్ధి లేకపోవడం వలన సమస్య పరిష్కారం కాలేదని వివరించారు.ఎన్నికలు వస్తు పోతుంటాయి, కానీ మన జాతులకు మేలు చేసే వర్గీకరణ సమస్య పరిష్కారం చేయనంత కాలం, మన జాతికి అంధకారమే మిగులుతుందని అన్నారు. కాబట్టి ఎవరి కోసమో మన శక్తిని, సర్వస్వాన్ని ధారపోయాల్సిన అవసరం లేదని, ఎవరు గెలిచినా ఎవరు ఓడిన మనకు ఒరిగేది ఏమీ లేదని ఎస్సీ వర్గీకరణ ద్వారానే మన జాతులకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు.మాదిగల, ఉప కులాల ఆవేదనను కేంద్ర పాలకులకు బలంగా చాటేందుకు, ఎస్సీ వర్గీకరణకు న్యాయమైన పరిష్కారాన్ని కోరుతూ నవంబర్ 11 పరేడ్ గ్రౌండ్ వేదికగా లక్షలాది మందితో మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభ చేపట్టినట్లు వివరించారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం ప్రస్తుతం చివరి దశకు చేరిందని,పరిష్కారం చేయాల్సిన స్థానంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వరూప మహాసభకు ముఖ్యఅతిథిగా రావడం శుభపరిణామం అన్నారు.మాదిగల విశ్వరూపం చూపించెందుకు ఇండ్లకు తాళాలు వేసి జాతి యావత్తు కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజిత్ కళ్యాణ్ ,కాంపల్లి శ్రీకాంత్ మాదిగ ,మంద మధుకర్ మాదిగ, రొట్టెల సునీల్ మాదిగ కుమార్ రి నరసింహ మురళి దుర్గయ్య ఎం మురళి తదితరులు పాల్గొన్నారు.

జన నేతకు అడుగడునా జనం జేజేలు

మహిళల బోనాలు, భారీ బైక్ ర్యాలీలు, అభిమానుల నృత్యాలు

గజమాలలతో విజయోత్సవాన్ని తలపించిన నామినేషన్ల పర్వం

అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో నిత్యం ప్రజల్లో ఉండి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి, ముచ్చటగా మూడవ సారి ప్రజల ఆశీర్వాదంతో మరోమారు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రజానాయకుడు, కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కె.పీ.వివేకానంద నామినేషన్ దాఖలు కార్యక్రమం గురువారం విజయోత్సవ ర్యాలీని తలపించింది. నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో భాగంగా ఉదయం ఎమ్మెల్యే నివాసం వద్ద వేదపండితులు, ఇమామ్లు, పాస్టర్లు, జైన మత పెద్దలు ఎమ్మెల్యే అభ్యర్థి కె.పీ.వివేకానందకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం సూరారంలోని కట్టమైసమ్మ దేవాలయం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పీ.వి.వివేకానంద నామినేషన్ పత్రాలను అమ్మవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కట్టమైసమ్మ దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ డిజె పాటలు, అభిమానుల నృత్యాలు, మహిళల బోనాలతో అట్టహాసంగా కొనసాగింది. సూరారం చౌరస్తా వద్ద అభిమానులు చేసిన డ్యాన్సులతో ర్యాలీ జోరుగా ముందుకుసాగింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే అభిమాని ఒకరు "ఎవరు ఎన్ని ట్రిక్కులు చేసిన ఈ సారి వివేకన్నదే హ్యాట్రిక్" అంటూ జెసిబి సహాయంతో బ్యానర్ ద్వారా గాలిలో ప్రదర్శించిన అభిమానం ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ముందుకు సాగిన ర్యాలీ జీడిమెట్ల రాజీవ్ గాంధీ నగర్, జీడిమెట్ల, ఏ.పీ.హెచ్.బి, షాపూర్ నగర్ మార్కెట్, సాగర్ హోటల్, ఉషోదయ టవర్స్ మీదుగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు మహిళల హారతులు, గజమాలలతో ఘనంగా సాగింది. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నామినేషన్‌లో భారీగా కార్యకర్తలతో మద్దతు తెలిపిన కేఎస్ఆర్

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి నామినేషన్ ప్రక్రియలో భాగంగా గురువారం నిర్వహించిన భారీ ర్యాలీకి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అదినాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ కార్పొరేషన్‌లోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1, 2, రాజీవ్ గృహకల్ప, అంబేద్కర్ విగ్రహం వద్ద, నిజాంపేట్ విలేజ్ నుండి ప్రగతి నగర్, బాచుపల్లి, ఆయా కాలనీల నుండి వేలాదిగా కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, మహిళానాయకురాళ్లు, అభిమానులు, ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్ళి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలంతా కాబోయే ఎమ్మెల్యే జై కేహెచ్ఆర్, జై కేఎస్ఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అట్టహాసంగ నామినేషన్ దాఖలు

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్) తొర్రూరు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి నివాసం నుండి మొదలైన ర్యాలీ ఇంజాపూర్ తుర్క యంజాల్..బొంగుళురు ఔటర్ రింగ్ రోడ్.. మంగళపల్లి చౌరస్తా శేరిగూడ చౌరస్తా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్డీవో కార్యాలయంకు దాదాపు 20వేల బైకులతో రెండు వేల కార్లతో సుమారు 80 వేల మంది తో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నామినేషన్ దారిని నిర్వహించడం జరిగింది.తొర్రూరు ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన పూజలలో పాల్గొని తుర్కయంజాల్ కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశీర్వాదం తీసుకొని నామినేషన్ దాఖలు చేసిన మల్ రెడ్డి రంగారెడ్డి.ముఖ్యఅతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీవీ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో మోడీ రాష్ట్రంలో నడుస్తుందని ఇబ్రహీంపట్నంలో అరాచక పాలన చేస్తున్న తండ్రి కొడుకులను ఇంటికి పంపించాలని యువకులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ నామినేషన్ కార్యక్రమానికి ఎన్నడూ లేని విధంగా తరలివచ్చిన వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో రాయలసీమను తలపించేలా మంచిరెడ్డి కిషన్ రెడ్డి అతని కుమారుడు ప్రశాంత్ రెడ్డి అరాచక పాలనను రాళ్లదాడి దృశ్యాలను ఇబ్రహీంపట్నం ప్రజల గమనించడం జరిగింది పేర్కొన్నారు.శాంతియుతంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహిస్తుంటే ముందే ప్లాన్ ప్రకారం బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వెనకాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై నాయకులపై రాళ్ల దాడి చేయడం భావిస్తున్నాము.. దాదాపు 50 మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గాయపడి ఆస్పత్రిలో ఉన్నారు వాళ్లందర్నీ పరామర్శించడం జరిగింది.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి గూండాయిజం రౌడీయిజం భూకబ్జాలు మోసాలు ఆక్రమాలకు పాల్పడుతున్న మంచిరెడ్డి కుటుంబాన్ని ఇబ్రహీంపట్నం నుండి తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపు ఇస్తున్నాం పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ గుండాల్లారా మీకు దమ్ముంటే బ్యాలెట్ ద్వారా కొట్లాడాలి కానీ నుండి దొంగచాటు దెబ్బలతో కాంగ్రెస్ శ్రేణులపై దాడులకు పాల్పడితే ప్రజాక్షేత్రంలో మీకు తగిన గుణపాఠం ప్రజలే చెప్తారు అని తెలిపారు.

స్థానికుల అప్రమత్తతతో తప్పిన పెద్ద ప్రమాదం

మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) సీఫెల్ కాలనీ సమీపంలో గల శ్రీ కృష్ణా నగర్ రైల్వే బ్రిడ్జ్ పక్క వీధిలో గల ఇంటిలో విద్యుద్ఘాతం జరిగి మంటలు వ్యాపించాయి. స్థానికులు వెంటనే అందుబాటులో వున్న సీఫెల్ కాలనీ అధ్యక్షుడు సుభాష్ కు విషయం తెలియజేయగా తుర్లపాటి సుభాష్ వెంటనే విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులకు సుభాష్ బ్యాటరీ లైట్లను అందించి, శ్రీ కృష్ణా నగర్ జనరల్ సెక్రెటరీ వలపు శ్రావణ్, స్థానికుల సహాయంతో ఫైరింజన్ వచ్చే లోపు కిటికీ అద్దాలను పగలగొట్టి నీళ్ళు చల్లి మంటలని అదుపులోకి తెచ్చారు. పోలీస్ కానిస్టేబుళ్లు షేక్ ప్యారు, హరికాంత్ ధైర్య సాహసాలతో, పొగను లెక్క చేయకుండా కేవలం బ్యాటరీ లైటు వెలుతురులో లోపలి వరకు వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు. స్థానిక ప్రజలు పోలీసులు చూపిన చొరవకు, ధైర్యానికి వారిని అభినందించారు.

అహంకారపూరిత ప్రభుత్వాన్ని ప్రజలు కూలదోస్తారు

: బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేష్ ముదిరాజ్

సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) సిరిసిల్ల బీఎస్పీ అభ్యర్థిగా పిట్టల భూమేష్ ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం మధ్యాహ్నం సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయంలో పిట్టల భూమేష్ ముదిరాజ్ నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ అనంతరం పిట్టల భూమేష్ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ అహంకార పూరితమైన దుర్మార్గమైన పాలన నడుస్తుందని, ల్యాండ్ మాఫియా, శాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, భూమాఫియా నడుస్తుందని ప్రజలందరూ గమనించారని, ఈ అహంకారపూరితమైన ప్రభుత్వాన్ని ప్రజలు కూలదోస్తారని, సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే పిట్టల భూమేష్ ముదిరాజును గెలిపించాలని అన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్లిన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాణవేణి లక్ష్మణ్ ముదిరాజ్, వరదవెల్లి స్వామి బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, చాకలి రమేష్ బహుజన్ సమాజ్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఉత్తం అంజయ్య ముదిరాజ్ సంఘం కోర్ కమిటీ సభ్యుడు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముదిరాజ్ సంఘం కుల బాంధవ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేతికి బీఆర్ఎస్ అస్త్రం

దాఖలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్, కామారెడ్డిలోనూ నామినేషన్ దాఖలు చేశారు. మధిరలో భట్టి, పాలేరులో పొంగులేటి నామినేషన్లు ఫైల్ చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ నేడు కామారెడ్డి లో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పైన రేవంత్ కామారెడ్డి నుంచి బరిలో ఉన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య నేడు కామారెడ్డిలో జరిగే కాంగ్రెస్ సభలో పాల్గొంటారు. బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్నారని పార్టీ నేతల సమాచారం.

బీహార్‌లో పెరిగిన రిజర్వేషన్లు

పెరగనుంది. ఇక ఆ బిల్లుకు గవర్నర్ సంతకం చేస్తే చట్టంగా మారనుంది. బిహార్‌లో వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్ కోటాను పెంచే ప్రతిపాదనలో భాగంగా నితీశ్ కుమార్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్లు 65 శాతానికి పెరగనున్నాయి. అయితే ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం. ప్రస్తుతం బిహార్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ఈబీసీలకు 18 శాతం, ఓబీసీలకు 12 శాతం, ఎస్సీలకు 16 శాతం, ఎస్టీలకు 1 శాతం, వెనుకబడిన తరగతుల మహిళలకు 3 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి.అయితే తాజాగా ఆమోదం పొందిన బిల్లు చట్టంగా మారితే ఈ రిజర్వేషన్లు కాస్త మారనున్నాయి. పెరిగిన రిజర్వేషన్ల ప్రకారం ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 2 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇక ఓబీసీలకు, ఈబీసీలకు కలిపి 43 శాతం రిజర్వేషన్లు అందనున్నాయి. బిహార్ రాష్ట్ర మొత్తం జనాభా 13 కోట్లు. ఈ మొత్తం జనాభాలో ఓబీసీలు 63 శాతంగా ఉండగా.. ఎస్సీలు 19 శాతం, ఎస్టీలు 1.68 శాతంగా ఉన్నారు. ఇక అగ్ర కులాలకు చెందిన వారు 15.52 శాతంగా ఉన్నారు. ఓబీసీల్లో వెనుకబడిన తరగతుల ప్రజలు 27 శాతం ఉండగా, అత్యంత వెనుకబడిన వారు 36 శాతం ఉన్నారు. ఇక భూమిహార్లు 2.86 శాతం, బ్రాహ్మణులు 3.66 శాతం, సీఎం నితీష్ కుమార్ సామాజిక వర్గమైన కుర్మీలు 2.87 శాతం.. డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ వర్గమైన యాదవులు 14 శాతం, ముసహర్‌లు 3 శాతం ఉన్నారు. అయితే దేశంలో 5 రాష్ట్రాల ఎన్నికలు, వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న వేళ బిహార్‌లో కులాల వారీగా లెక్కల్ని తీసేందుకు నితీశ్ కుమార్ సర్కార్ సర్వే నిర్వహించింది. దీనికి సంబంధించిన సర్వే ఫలితాలను నితీశ్ కుమార్ ప్రభుత్వం కొన్ని రోజుల క్రితం విడుదల చేయగా తాజాగా దాని ఆధారంగా రిజర్వేషన్లను పెంపుదల చేస్తూ బిల్లును తయారు చేసి దాన్ని సభలో ఏకగ్రీవ ఆమోదాన్ని కల్పించింది.

ఏపీలో 'వై ఏపీ నీడ్స్ జగన్' ప్రారంభం

చేస్తోందో ప్రజలకు తెలియజేయనున్నారు. ఒకవేళ అర్హత ఉండి ఎవరికైనా పథకాలు అందకపోతే వారికి అందే ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌ల కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో వివరిస్తారు. ఆ తర్వాత కొంత సమయం తీసుకుని వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వంలో జరిగిన మంచి ఏంటో ప్రతి ఇంటికీ వివరిస్తారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌ల కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో కూడా ప్రజలకు వివరిస్తారు.

50 లక్షలతో దొరికిన వ్యక్తి నాపై పోటీ చేస్తాడా?

చేయడం దైవకృపగా భావిస్తున్నానని అన్నారు. కేసీఆర్ వస్తే ఒక్కడే రారని, ఆయనతో పాటుగా చాలా వస్తాయని అన్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు నీళ్లు అందిస్తామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టును పూర్తి చేస్తామని కామారెడ్డి పట్టణంతో పాటు పల్లెల రూపురేఖలు కూడా మార్చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. అద్భుతమైన నియోజకవర్గంగా కామారెడ్డిని అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు.

మా అమ్మది పోసాని పల్లి - కేసీఆర్

తనకు పుట్టినప్పటి నుంచి కామారెడ్డితో ఎంతో అనుబంధం ఉందని సీఎం కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం కోనాపూర్‌గా పిలుస్తున్న పోసానిపల్లిలో తన తల్లి పుట్టారని గుర్తు చేసుకున్నారు. ఆరుగొండలో మా మేనమామలు ఉండేవారని గుర్తు చేసుకున్నారు. "చిన్నప్పుడు మా అమ్మ, అమ్మమ్మతోటి వచ్చినప్పుడు రైలు కట్ట పక్కన బాదల్ సింగ్ అనే మార్వాడి ఇంట్ల ఉండేది. అడ్డిలో ఆరుగొండకు చెందిన నిమ్మల జివ్వారెడ్డి గారి అడ్డి చాలా ఫేమస్ ఉండే. మేం అక్కడ కూడా ఉండే వాళ్లం' అని సీఎం కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తొలి రోజుల్లో కామారెడ్డికి చెందిన న్యాయవాదులు చైతన్యం చూపించారని ఎన్నో కష్టాలను ఎదుర్కొని తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. కామారెడ్డిని జిల్లా చేస్తానని చెప్పా, చెప్పినట్లే చేసుకున్నామని అన్నారు. మెడికల్ కాలేజీ కూడా తెచ్చుకున్నామని చెప్పారు. జలసాధన ఉద్యమం 45 రోజులు చేసి ఆ ఉద్యమంలో బ్రిగేడియర్లను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. కామారెడ్డి బ్రిగేడియర్‌గా తానే ఉన్నానని అది తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

స్కిల్ కేసులో క్వాష్ పిటిషన్‌పై తీర్పుపై క్లారిటీ

చేయొద్దని ధర్మాసనం ఆదేశించింది. దీనికి ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. అయితే ధర్మాసనం గతంలో చెప్పినట్లు 17-ఏ కేసులో ఇప్పటి వరకు తీర్పు వెల్లడించలేదు. ఇవాళ జరిగిన విచారణలో దీపావళి సెలవుల తర్వాత తీర్పును వెల్లడిస్తామని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు అనారోగ్య కారణాలతో ఏపీ హైకోర్టు ఈ నెల 28 వరకు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబుకు హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రెండు రోజుల క్రితం ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రిలో కంటికి ఆపరేషన్ కూడా పూర్తయ్యింది.

కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా?

నరేందర్ రెడ్డిని గెలిపిస్తే, కేసీఆర్ కాళ్లు పట్టుకునైనా ప్రమోషన్ ఇప్పిస్తా. కొడంగల్ ను అద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా.' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

తెలంగాణ దేశానికే ఆదర్శం

అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉందని, సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 'వచ్చే రెండేళ్లలో కొడంగల్‌లోని 1.25 లక్షల ఎకరాలకు కృష్ణా నీళ్లిస్తాం. మద్దూరును మున్సిపాలిటీగా చేసే బాధ్యత నేను తీసుకుంటా. కొడంగల్‌లో ఆర్డీఓ కార్యాలయం, 100 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు, ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయించే బాధ్యత తీసుకుంటా. కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అవుతారు. కొడంగల్‌ను అద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం" అని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు.

రేవంత్ రెడ్డి ప్రజలను కొనలేరు

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పైసలను నమ్ముకున్నారని, లీడర్లను కొంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజలను మాత్రం ఆయన కొనలేరని అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన నేత కేసీఆర్ అని, ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ నే దాటిపోయామని వివరించారు. '18 ఏళ్లు నిండిన ఆడబిడ్డల కోసం కొత్త కార్యక్రమాలు అమలు చేస్తాం. సౌభాగ్యలక్ష్మి కింద ఆడబిడ్డ ఖాతాలో రూ.3 వేలు వేస్తాం. గ్యాస్ సిలిండర్ పై పెంచిన రూ.800 భరించి రూ.400కే ఇస్తాం. తెల్లకార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల కేసీఆర్ బీమా అందిస్తాం.' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఎర్రబెల్లి వల్లే జైలుకు పోయా

నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి యశశ్విని మేమిడాల తరపున ప్రచారం నిర్వించేందుకు వచ్చిన రేవంత్ రెడ్డి బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభలో ప్రసంగించిన రేవంత్ రెడ్డి ఎర్రబెల్లి శత్రువులతో చేతులు కలిపి తనకు ద్రోహం చేయడం వల్లే తాను జైలుకు వెళ్లాల్సి వచ్చిందని రేవంత్ అన్నారు. ఎర్రబెల్లి మిత్ర ద్రోహి అని విమర్శించారు. పాలకుర్తి జిల్లాలో 40 ఏళ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు ఏకచత్రాధిపత్యం వహించారు. ఈ పాలకుర్తిలో 17 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా కూడా పని చేశారు. ఈ ఐదేళ్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న దయాకర్ రావు వందల మంది సర్పంచ్‌లు ఆందోళనలు, ఆత్మహత్యలు చేసుకుంటే.. ఏమాత్రం పట్టించుకోవాలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఈరోజు వందల మంది సర్పంచ్‌లు ముఖ్యంగా లంబాల తండాలలో, ఆదివాసీ గూడెలలో ఆత్మహత్యలు చేసుకుంటే ఆ సర్పంచ్‌లకు బిల్లులు ఇచ్చిన పాపాన పోలేదని రేవంత్ ధ్వజమెత్తారు. ఈ ప్రాంతంలో రూ.360 కోట్లతో ప్రారంభించిన రిజర్వాయర్.. ఇవాళ రూ.700 కోట్లకు పెంచి రూ.250 కోట్లు ఎర్రబెల్లి దయాకర్ రావు దోచుకున్నారని ఆరోపించారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు దోచుకుంటుంటే.. రాజేందర్‌రెడ్డి కుటుంబం దానధర్మాలు చేశారని రేవంత్ చెప్పుకొచ్చారు. 40 ఏళ్ల క్రితం డీలర్‌గా ఉన్న దయాకర్‌రావు.. డాలర్ దయాకర్‌గా ఎలా మారారని ఎద్దేవా చేశారు రేవంత్ రెడ్డి. రేషన్ డీలర్‌గా జీవితం ప్రారంభించిన ఆయనకు వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అలాగే అమెరికాలో పెట్టుబడులు ఎలా వచ్చాయో ప్రజలు ఆలోచించాలని రేవంత్ కోరారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

నీలం మధుకు ఊహించని షాక్

- టికెట్ రేసులో కాట పేరు ఖరారు
- ఫలించిన దామోదర రాజనర్సింహ వ్యూహం
- ఆసక్తికరంగా పఠాన్ చేరు రాజకీయం
- నీలం మధు చూపు ఎటు వైపు.?
- సంబరాల్లో కాట శ్రీనివాస్ గౌడ్ వర్గీయులు

పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) గత నెలలో బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి పాదయాత్ర మొదలు పెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరి పఠాన్చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్న నీలం మధు ముదిరాజ్ కు గట్టి షాక్ తగిలింది. గురువారం విడుదల చేసిన తుది జాబితాలో పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను మార్చుతూ టిక్కెట్ కాట శ్రీనివాస్ గౌడ్ కు కేటాయిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.మూడవ లిస్ట్ లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారైన నీలం మధు ముదిరాజ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయడంతో పాటు ప్రచారాన్ని సైతం ప్రారంభించారు.మంగళవారం ఢిల్లీ నుంచి పటాన్ చెరుకు చేరుకున్న నీలం మధు ముత్తంగి నుంచి భారీ వాహన శ్రేణితో ర్యాలీగా గణేష్ గడ్డ కు చేరుకుని సిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార రథలు సైతం ప్రారంభించి ప్రచారాన్ని షురూ చేశారు. గత రెండు రోజులుగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులను కలుస్తూ మద్దతు సైతం కోరుతున్నారు. శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ఎత్తున నామినేషన్ వేయడానికి ఏర్పాట్లు సైతం పూర్తి చేసుకుని సమయత్తమవుతున్న తరుణంలో కాంగ్రెస్ అధిష్టానం నీలం కి భారీ షాక్ ఇచ్చిందని చెప్పుకోవచ్చు

నెగ్గిన దామోదర పంతం..

సి డబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ పటాన్ చెరు అసెంబ్లీ సీట్ ను తన ముఖ్య అనుచరుడు కాట శ్రీనివాస్ గౌడ్ కు కేటాయించేలా చక్రం తిప్పి పంతం నెగ్గించుకున్నారు. మొదటి నుంచి కాట శ్రీనివాస్ గౌడ్ దామోదర్ కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ పటాన్ చెరు అసెంబ్లీ ఇంచార్జి గా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. గత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం దామోదర పట్టు పట్టడంతో చివరి క్షణాలలో పటాన్ చెరు కాంగ్రెస్ టిక్కెట్ దక్కించుకున్న కాట శ్రీనివాస్ గౌడ్ 80 వేలకు పైగా ఓట్లు దక్కించుకుని అధికార పార్టీ కి గట్టి పోటీ ఇచ్చాడు. ఈ ఎన్నికల్లో సైతం కాట శ్రీనివాస్ గౌడ్ అభ్యర్థి ఖరారు కావడం ఖాయమని ప్రచారం జరిగిన చివరి క్షణాల్లో బీఆర్ఎస్ పార్టీ లో నుంచి కాంగ్రెస్ లో చేరిన నీలం మధు ముదిరాజ్ టికెట్ ఆశావహుల లిస్ట్ లో చేరాడు. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీ అతిపెద్ద సామాజిక వర్గమైన ముదిరాజులకు ఒక్క టికెట్ సైతం కేటాయించకపోవడం అదే సామాజిక వర్గానికి చెందిన నీలం మధు ముదిరాజ్ లకి జరిగిన అన్యాయం పై గొంతెత్తాడు. ఈ సామాజిక సమికరణలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నీలం మధు ముదిరాజ్ని తమ పార్టీలోకి ఆహ్వానించి మూడవ జాబితాలో పటాన్చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. అయితే గత పది సంవత్సరాలుగా పార్టీకి అంకితమై పనిచేస్తున్న కాటా శ్రీనివాస్ గౌడ్ కి టికెట్ నిరాకరించడంపై పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. తమ నాయకుడికి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ కట్ట శ్రీనివాస్ గౌడ్ అనుచరులు రేవంత్ నివాసంతో పాటు గాంధీ భవన్ వద్ద పెద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. దానితో పాటు మొదటినుంచి తన ముఖ్య అనుచరుడిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ కి టికెట్ కేటాయించకపోతే తాను సైతం పార్టీ కి గుడ్ బై చెప్తానని దామోదర సైతం అధిష్టానానికి రెండు రోజుల డెడ్ లైన్ విధించాడని తెలిసింది. శ్రీనివాస్ గౌడ్ అనుచరుల ఆందోళన, దామోదర వార్నింగ్ తో దిగివచ్చిన అధిష్టానం నీలం మధు టికెట్ ను క్యాన్సల్ చేస్తూ కాటా శ్రీనివాస్ గౌడ్ కి టికెట్ ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

నీలం మధు దారేటు..?

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖరారై నామినేషన్ సైతం దాఖలు చేసి ప్రచారంలో ఉన్న నీలం మధు ముదిరాజ్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ మార్చుతూ కాట కు కేటాయించడం రాజకీయంగా సంచలనం సృష్టిస్తోంది. 2001 నుంచి టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన నీలం మధు చిట్కుల్ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ బలమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నీలం మధు పఠాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరయ్యారు. కష్టమని తలుపు తట్టిన ప్రతి ఒక్కరికి తోచిన సహాయం అందిస్తూ ప్రజల్లో చోచ్చుకుపోయాడు. నియోజకవర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గ ఓట్లు పెద్ద ఎత్తున ఉండడంతోపాటు అంగ బలం అర్థబలం దండిగా ఉండడంతో పాటు ప్రజలలో మంచిపేరు ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. అయితే బిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి టికెట్ కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో తమ ముదిరాజ్ సామాజిక వర్గానికి అన్యాయం చేశారంటూ గొంతు ఎత్తిన నీలం మధు ముదిరాజ్ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సామాజిక వర్గాలని ఏకం చేసి సక్సెస్ అయ్యాడు. పటాన్చెరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయం అంటూ పాదయాత్ర ప్రారంభించారు. అయితే పాదయాత్ర మధ్యలో కాంగ్రెస్ పార్టీ నుంచి పిలుపు రావడంతో టికెట్ హామీతో ఆ పార్టీలో చేరారు. అయితే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినట్లే ఇచ్చి చివరి జాబితాలో టికెట్టు ను మార్చుతూ నీలం మధుకు గట్టి షాక్ ఇచ్చింది. ఒకవైపు ప్రచారానికి సంబంధించిన పూర్తి ఏర్పాట్లలో నిమగ్నమవడంతో పాటు నామినేషన్ కు పూర్తి ఏర్పాట్లు చేసుకున్న నీలం మధు ముదిరాజ్ రాజకీయ ప్రయాణం ఇబ్బందుల్లో పడింది. టికెట్ ఇచ్చినట్లే ఇచ్చి మోసం చేయడంతో రాజకీయంగా తన ఎటువంటి నిర్ణయం తీసుకుంటాడు అన్న విషయంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

లిబయో డేటా:
పేరు: కాట శ్రీనివాస్ గౌడ్
వయస్సు : 43
చదువు: ఇంటర్మీడియట్
సామాజికవర్గం: బీసీ గౌడ
రాజకీయ అనుభవం: 2013 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అమీన్ పూర్ మేజర్ గ్రామపంచాయతీ నుంచి రికార్డ్ మెజారిటీతో సర్పంచ్ గా విజయం సాధించారు.
2018 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా కొనసాగుతున్నాడు.

టీడీపీ, జనసేన ఉమ్మడి పోరాట కార్యాచరణ

నిర్వహించనున్నారు.

ఉమ్మడి మేనిఫెస్టో ఖరారుకు కమిటీ

ఇక రెండు పార్టీల క్యాడర్ మధ్య మరింత సన్నిహిత సంబంధాలు పెరిగేలా చూసుకునేందుకు నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నెల 14,15,16 తేదీల్లో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశాలు జరుగుతాయని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనపై రెండు పార్టీల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 13వ తేదీన ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ భేటీ కానుందని ఆయన చెప్పారు. కరవు వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు పడుతున్నారని.. రైతులకు కరవు సాయం.. ఇన్పుట్ సబ్సిడీ అందేలా ఉద్యమం చేపడతామన్నారు. పంటల బీమా వ్యవస్థను కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. వివిధ సమస్యలపై ఉమ్మడిరర పోరాటాలు రూపొందించేలా కార్యక్రమాలు రూపొందించుకున్నామని ఈ సందర్భంగా చెప్పారు.

రోడ్ల దుస్థితిపై పోరాటానికి ఉమ్మడి కార్యాచరణ

వచ్చే శుక్ర, శనివారాల్లో రోడ్ల దుస్థితిపై ఉమ్మడి పోరాటం చేస్తామన్నారు. వివిధ వర్గాలకు అండగా నిలిచేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు.బీసీ సమస్యలు బీసీల దాడులపై రౌండ్ టేబుల్ సమావేశాల నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ-జనసేన కార్యకర్తలపై పెట్టిన కేసుల్లో న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నామన్నారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేశారని ఆయన మండిపడ్డారు. దిశా యాప్ ఓ బోగస్ యాప్ అని దిశా చట్టం లేకుండా దిశా యాప్ బలవంతంగా పెట్టి డౌన్ లోడ్లు చేయిస్తున్నారని మండిపడ్డారు. విజయనగరం జిల్లాలో ఆర్మీ ఉద్యోగిపై దిశా యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని పోలీసులే దాడి చేశారని ఆయన మండిపడ్డారు.

ఇకపై ఎలాంటి రిప్రజెంటేషన్ అయినా రెండు పార్టీలు కలిసే

ఇకపై ఎలాంటి రిప్రజెంటేషన్ ఇచ్చినా రెండు పార్టీలు కలిసే వెళ్తామన్నారు. యువత, నిరుద్యోగ సమస్యలపై ప్రత్యేకంగా ఫోకస్ పెడతామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జనసేన ఎన్డీఏలో మేం భాగస్వామిగా ఉన్నామని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. తెలంగాణలో మేం పోటీ చేయాలని చాలా కాలంగా భావిస్తున్నామన్నారు. ఆ మేరకు తెలంగాణ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుని పోటీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

డోర్నకల్ నియోజకవర్గంలో కంకణ బద్ధులైన కాంగ్రెస్ కార్యకర్తలు.

- డాక్టర్ రామచంద్రనాయక్ కి ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను వేడుకుంటున్నా కాంగ్రెస్ కార్యకర్తలు .
- తగ్గేదే లేదంటున్న ఓటర్స్ .

సిరోల్ నవంబర్ డోర్నకల్ నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలుగా ఓడిపోయిన డాక్టర్ రామచంద్రనాయక్ మొక్కపోని దీక్షతో డోర్నకల్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అంటూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఒప్పించి మెప్పించి డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ బలాన్ని బలగాన్ని వివరించి టికెట్ తెచ్చుకున్నారు . టికెట్ అనౌన్స్మెంట్ అయినా వెనువెంటనే డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు కంకణ బద్ధులై గ్రామాలలో తండాలలో గూడాలలో ప్రతి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని వివరిస్తూ డాక్టర్ రామచంద్రనాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తృత ప్రచారం మొదలుపెట్టారు చింతపల్లి గ్రామంలో యువత ఉద్దెనెల కదిలి సిరోల్ మండల మైనార్టీ అధ్యక్షులు పర్యవేక్షణలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు సిరోల్ గ్రామంలో వర్గ విభేదాలు లేకుండా ప్రచారంలో దూసుకెళ్తున్నారు సుదనపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాండ్ల సతీష్ , వారితో పాటు మాజీ ఉపసర్పంచ్ నీలం వెంకన్న , మాజీ అధ్యక్షుడు లింగన్న , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనిర్ నాయకులు .వాడు సభ్యుల శ్రీను, రాజు ,వేంకటనర్సు ,ఉప్పలయ్య ,షరీఫ్ ,నరేష్ ,సాయి, కుమార్, రవి ,బిక్షం ,కందయ్య ,పాషా ,ఎస్కే ఖాదర్ , రాములు ,గాండ్ల యాకన్న ,చాలామ్య , ఎస్.కె పాషా, వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసి ప్రతి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తున్నారు.

ఇక కేసీఆర్ మాజీ సీఎం

కోసం పోలీస్ దెబ్బలు తిన్న గిరిజన బిడ్డల దగ్గరికి రావు. అసలు నువ్వు ఫాంహౌజ్ విడిచి రానే రావు. మరి నీకెందుకు ఓటేయాలి. అందుకే చెబుతున్నా. వచ్చే ఎన్నికల్లో నువ్వు అధికారంలోకి రావు, రావు, రావు, రానేరావు.. రాసిపెట్టుకో" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడారు.

ఖానాపూర్ కంచుకోట

"ఖానాపూర్ రమేశ్ రాథోడ్ కంచుకోట. రాథోడ్ గెలుపు పక్కా బీఆర్ఎస్ నేతల ముఖాలు ఇక్కడ చెల్లడం లేదు. కాంగ్రెస్ కాసులకు అమ్ముడుపోయే పార్టీ. పొరపాటున రెండు పార్టీలు అధికారంలోకి వస్తే కొద్దిరోజుల్లోనే ఆ ప్రభుత్వాలు కూలిపోతాయి. ఎందుకంటే కాంగ్రెస్ లో సీఎం సీటు కొట్లాట మొదలైతది. బీఆర్ఎస్ లో కేటీఆర్ సీఎం అయితే ఆ పార్టీలో ఎవరూ మిగలరు. రాష్ట్రంలో సుస్థిర పాలన కొనసాగాలన్నా పదేపదే ఎన్నికలు రాకుండా నివారించాలన్నా బీజేపీ అధికారం రావాల్సిన అవసరం ఉంది. ఏ సర్వే చూసినా బీఆర్ఎస్ ఓడిపోతుందని తెలియడంతో కేసీఆర్ దుష్టపన్నాగాలు పన్నుతున్నారు. కాంగ్రెసోళ్లకు పైసలిచ్చి గెలిపించుకోవాలని చూస్తున్నారు. కేసీఆర్ ఎన్ని చేసినా డిసెంబర్ 3న కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి కాబోతున్నరు. వాస్తవాలు మాట్లాడుతుంటే కేసీఆర్ కొడుకు అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. అమెరికాలో నెలకు కోటి రూపాయల జీతం తీసుకునేవాడట.. అమెరికాలో చిప్పలు కడిగేటోడికి కోటి రూపాయలు ఎవరిస్తారు? మీ అయ్య లేకుండా నిన్ను కుక్కలు కూడా దేఖవ్. నెలకు కోటి సంపాదించానని చెప్పి అధికారంలోకి వచ్చాక లక్ష కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న సంగతి ఎందుకు చెప్పడం లేదు? రాష్ట్రాన్ని లూటీ చేసి ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దొబ్బి తెలంగాణను అప్పులపాల్జేసిండు. పుట్టబోయే బిడ్డపై కూడా లక్షన్నర రూపాయల అప్పు చేసిండు కేసీఆర్ దుష్టపాలన పుణ్యమా అని జీతాలిచ్చే పరిస్థితి లేదు. నిన్న సీఎం అంటున్నడు గిరిజనేతరులకు పోడు పట్టాలిస్తాడట సిగ్గుండాలే ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న గిరిజనులకు పోడు పట్టాలే ఇవ్వలేదు. కొత్తగా గిరిజనేతరులకు పట్టాలిస్తామని చెబుతూ గిరిజన, గిరిజనేతర ప్రజల మధ్య కొట్లాట పెట్టాలని కేసీఆర్ కుట్ర చేస్తున్నడు.

నాపైన 74 కేసులు పెట్టిన్రు

అన్నా మీ పక్షాన కేసీఆర్ ప్రభుత్వంపై యుద్ధం చేసిన. లాఠీదెబ్బలు తిన్న. రక్తం చిందించిన. నాపై దాడి చేసినా భయపడలే. కేసులు పెట్టినా, జైలుకు పంపినా బెదరలే... మీ కోసం కొట్లాడితే నాపై ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 74 కేసులు పెట్టిర్రు. కోర్టుల చుట్టూ తిప్పుతున్నరు. అయినా భయపడతనా? కాషాయ జెండా పట్టుకుని మీకోసం కొట్లాడుతూనే

అడ్డ మీద కూలీలను పిలిచి పైసలు ఇవ్వని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి

- అడ్డ మీద కూలీలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి దిక్కు
- ఉప్పల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కు లేక అయోమయంలో కార్యకర్తలు
- ర్యాలీకి పిలిచి డబ్బులు ఇవ్వలేదు ఇదెక్కడి దౌర్భాగ్యం

కాప్రా (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందమల పరమేశ్వర్ రెడ్డి గురువారం నామినేషన్ సందర్భంగా సైనిక్ పురి చౌరస్తా నుంచి ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ కోసం వచ్చిన అడ్డ మీది కూలీలకు, మొండి చేయి చూపించారంటూ రాధిక చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన కూలీలు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి నామినేషన్ పురస్కరించుకుని భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కొసం నాగారం, దమ్మాయిగూడ ప్రాంతాల నుంచి ఒక్కొక్కరికి రూ. 800 రూపాయలు ఇస్తామని పిలిపించి, పైసా కూడ ఇవ్వలేదని బాధితులు ఆందోళన చేశారు. ఇస్తామన్న డబ్బులు ఇవ్వకుండా రూ 400 ఇస్తామంటూ తప్పించుంటున్నారనీ, కూలీ పని వదులుకుని వస్తే తిండి లేక, నీళ్లు లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలిస్తే ర్యాలీకి వచ్చామని అడ్డ మీద పని చేసుకున్న కూడా మాకు డబ్బులు వచ్చేవని కాంగ్రెస్ పార్టీ ర్యాలీకి పిలిచి డబ్బులు ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బంది పెట్టిన కాంగ్రెస్ నాయకులకు మంచి జరుగుతుందా అని ర్యాలీకి వచ్చిన కూలీలు అన్నారు.సుమారు 150 మంది వస్తే పైసా కూడా ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. అటూ కూలీ పోయే, బైక్ లో పెట్రోల్ కూడా తమ సొంత డబ్బులతో పోయించుకున్నామని డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన నాయకులు చేతకాకపోతే మమ్మల్ని ఎందుకు పిలిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ర్యాలీ ఉందని మమ్మల్ని తీసుకువచ్చి డబ్బులు ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని వారికి ఎలా న్యాయం అవుతుందని రోజు కూలి పని చేసుకుని సంపాదించుకునే మాలాంటి కూలీల పైన ఇలా చేయడం ఏమైనా కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంచిదవుతుందా అని అన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇప్పుడే ఇలా ప్రజలను మోసం చేస్తే ఒకవేళ గెలిస్తే ఎంత మోసం చేస్తారో అని అన్నారు

ఉప్పల్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో నామినేషన్ వేసిన బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి , కాప్రా ,ఏ.ఎస్.రావు నగర్, చర్లపల్లి, మల్లాపూర్, నాచారం డివిజన్ ప్రజలను కలుస్తూ, తన అభిమానుల ఆత్మీయ కరచాలనాలతో, కార్యకర్తల శాలువా సత్కారాలతో, మహిళా కార్పొరేటర్ల మంగళ హారతుల దీవెనలతో, గులాబీ పూలు జల్లుతూ, పూలమాలలు వేసి, వీర తిలకం దిద్ది, మంగళ హారతులిస్తూ, జై బిఎల్ఆర్ అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ

విజయోస్తంటూ దీవించి..

ప్రజాశీర్వాదంతో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, జేరిపోతుల ప్రభుదాస్ తో కలిసి, ఉప్పల్ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో శుభ ముహూర్తాన ఉదయం 11:40 నిముషాలకు బండారి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా తనని నిండు మనస్సుతో దీవించిన ఓటర్ల ఆశీర్వదాలతో, మహిళా సోదరీమణుల దీవెనలతో, ఒక పండుగ వాతావరణంలో నామినేషన్ వెయ్యడం చాల సంతోషంగా ఉందంటు, అందరి మద్దతుతో ఉప్పల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిచి, గులాబీ జెండాను ఎగరేస్తామని బండారి లక్ష్మారెడ్డి గెలుపు ధీమా వ్యక్తం చేశారు.

వీల్ చైర్‌లో వచ్చి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నామినేషన్

దుబ్బాక : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాకలో నామినేషన్ దాఖలు చేశారు. సికింద్రాబాద్ యశోధ హాస్పిటల్ నుంచి అంబులెన్సులో దుబ్బాకకు చేరుకున్న ఆయన.. వీల్ చైర్‌లో వెళ్లి ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుముందు దుబ్బాక పట్టణంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అక్టోబర్ 30న సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. మిరుదొడ్డిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా చెపాల్య గ్రామానికి చెందిన గటాని రాజు.. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని పొత్తికడుపులో కత్తితో పొడిచాడు. దీంతో ఆయనను హుటాహుటిన గజ్వేల్ దవాఖానకు తరలించగా.. ప్రథమ చికిత్స అనంతరం అక్కడికి మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానకు తీసుకెళ్లారు. దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం ఉదయం దవాఖాన నుంచి అంబులెన్సులో దుబ్బాకకు వెళ్లారు

లైఫ్ సర్టిఫికెట్ సమర్పణకు సూచనలు

జగిత్యాల ప్రతి పెన్షనర్, తేదీ.సర్వీస్ మరియు కుటుంబ పెన్షనర్ విధిగా 01.11.2023 నుంచి 31.03.2023 వరకు ప్రతి పెన్షనర్ అనగా సర్వీస్ పెన్షనర్ టీ యాప్ ద్వారా మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని ,అందుకు సూచనలను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. జీవో.నెంబర్..315 ప్రకారము ఫ్యామిలీ పెన్షనర్స్ అనగా పెన్షన్ పొందుతున్న, 1. విడాకులు పొందిన కూతురు 2. డైవర్సిడి డాటర్ 3. మైనర్ పెన్షనర్స్ 4. పెన్షన్ పొందుతున్న వికలాంగులు మొదలగువారు తమ లైఫ్ సర్టిఫికెట్ను నేరుగా సంబంధిత ట్రెజరీ కార్యాలయాలలో అందచేయాలని హరి ఆశోక్ కుమార్ సూచించారు.

కె విశ్వనాథ్ గారి స్మారక షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్

ఫైనల్ స్క్రీనింగ్ మరియు విజేతల ప్రకటన

కె విశ్వనాథ్ గారి స్మారక షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ ఫైనల్ స్క్రీనింగ్ మరియు విజేతల ప్రకటన బుధవారం రాత్రి ప్రసాద్ ల్యాబ్ లో జరిగింది. ఈ సంధర్భంగా విజేతలను శాలువాలతో అల్లు అరవింద్, మంజు భార్గవి తదితరులు సన్మానించారు.స్క్రీనింగ్ అనంతరం ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, విశ్వనాథ్ గారితో నేను యంగ్‌గా వున్నప్పుడే శుభలేఖ సినిమా తీశాను. అది అదృష్టంగా భావిస్తున్నా. ఆయన నాకు ఇచ్చిన గిఫ్ట్‌గా కూడా ఫీలవుతాను. విజేతలు 8 మంది స్టేజీ పైకి వచ్చారు. అందరిలోనూ ఎంతో టాలెంట్ వుంది. వీరంతా లఘు సినిమాను తీసి ప్రశంసలు పొందారు. మీ టాలెంట్‌ను మహావృక్షంలా మలుచుకోవాలని కోరుకుంటున్నాను. అన్ని సినిమాలు చూశాను. మంచి విలువలతో కూడినవిగా అనిపించాయి. ఈ సినిమాలు చూడగానే నేను తీసిన పాత సినిమాలు కూడా ఒకసారి చూడాలనిపించింది అని చెప్పారు.నటి, డాన్సర్ మంజు భార్గవి మాట్లాడుతూ, లఘు చిత్రాలు ఎలా వుంటాయో అని మొదట్లో అనిపించింది. కానీ చూడగానే కథ, ఎమోషన్స్ ఇందులో వున్నాయి. రెండున్నర గంటలు గొప్ప ఎచీవ్‌మెంట్‌గా అనిపించాయి. ప్రతి షాట్ ఫిలిం చూశాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఆనందంగావుంది. నా గురువుగారు వెంపటి చినసత్యం గారి వల్లే నేను డాన్సర్‌గా 2వేల స్టేజీ పెర్‌ఫార్మెన్స్ చేశాను. వారి స్ఫూర్తితో బామకలాపం చేశాను. అందులో భాగంగానే శివ, శ్రీనివాస, కృష్ణ పాత్రలు నేను వేశాను. విశ్వనాథ్‌గారి శంకరాభరణం నా కెరీర్ మార్చేసింది. కేరళలో 50పైగా పెర్‌ఫార్మెన్స్ చేశాను. 43 ఏళ్ళయినా ఆ సినిమా ఎఫెక్ట్ ఇంకా వుంది. దేశంలో ఎక్కడైనా డాన్స్ కాంపిటేషన్‌కు వెళితే నన్ను గుర్తుపట్టి నేను శంకరాభరణంలో చేసిన ఇంటర్‌వెల్ భాగాన్ని చక్కని పెయింట్‌గా వేసి గిఫ్ట్‌గా ఇచ్చేవారు. ఇప్పుడు ఈ షాట్ ఫిలింస్‌లోనూ విశ్వనాథ్‌గారి ఛాయలు కనిపించాయి అని తెలిపారు.నటి అమల అక్కినేని మాట్లాడుతూ, విశ్వనాథ్ గారి మెమోరియల్ షాట్ పిలింకాంటెస్ట్‌ను ఇండికా ఫిలింస్ ఆర్గనైజింగ్ చేయడం ఆనందంగావుంది. యంగర్ జనరేషన్‌కు స్ఫూర్తిగా వుంది. మా మామగారు నాగేశ్వరరావుగారితో విశ్వనాథ్‌గారికి మంచి స్నేహసంబంధాలు వుండేవి. నేను చిన్నతనంలోగా ఉండగా. శంకరాభరణం చూశాను. నేను భరతనాట్యం కూడా నేర్చుకున్నాను. తెలుగు సినమాకు ఒక పిల్లర్ గా విశ్వనాథ్‌గారు నిలిచారు.

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌ని కలిసిన ట్రైని ఐపీఎస్ శివ మారుతి రెడ్డి

జగిత్యాల యూపీఎస్సీ సివిల్స్ లో 132వ ర్యాంకు సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) కి ఎంపికై ప్రస్తుతం శిక్షణలో ఉన్న జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు శివ మారుతి రెడ్డి గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ని మర్యాదపూర్వం కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ శివమారుతి రెడ్డి ని, వారి తండ్రి అంజి రెడ్డి ని శాలుతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

పెంపుడు కుక్కల మార్కెట్ ఎంతో తెలిస్తే...!

న్యూ ఢిల్లీ : ఈ ఉరుకుల పరుగుల జీవితంలో రోజంతా పడిన శ్రమ మర్చిపోయేందుకు చాలా మంది పెంపుడు జంతువులను ఆశ్రయిస్తున్నారు. వాటిలో కుక్కల పిల్లలు ముందుంటాయి. మనం ఎంత టెన్షన్‌లో ఉన్నా వాటిని చూడగానే ఆ టెన్షన్ అంతా ఆవిరైపోతుంది. అయితే పెట్‌డాగ్స్ కొనుగోలు చేసినప్పటి నుంచి వాటి నిర్వహణ, ఫుడ్, వాటికి వేసే బట్టలు, వాటి కి వాడే క్యాస్టుమ్స్, వైద్యం..ఇలా పెట్ గ్రూమింగ్ నుంచి పెట్ ఫుడ్ సేల్స్ వరకు ప్రపంచవ్యా ప్తంగా కోట్ల వ్యాపారం సాగుతుంది. వచ్చే రెండేళ్లలో పెట్‌డాగ్స్ ద్వారా దేశంలో దాదాపు రూ.6వేల కోట్ల వ్యాపారం అభివృద్ధి చెందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పెంపుడు జంతువులకు స్నానం చేయించడం, జుట్టు, గోళ్లను కత్తిరించడం, చెవులు శుభ్రం చేయడం వంటి సేవలు పెట్ గ్రూమింగ్ సర్వీస్ కిందకు వస్తాయి. పెట్ సిట్టింగ్, డాగ్ వాకింగ్ సర్వీస్‌లో భాగంగా వాటి యజమానులు దూరంగా ఉన్నప్పుడు పెంపుడు జంతువులకు ఆహారం ఇవ్వడం, వాకింగ్ తీసుకెళ్లడం, ఆడించడం వంటివి ఉంటాయి. కొందరు ఆన్‌లైన్‌లో లేదా స్టోర్‌లో పెట్ ఫుడ్‌ను విక్రయిస్తున్నారు. స్టూడియోలో లేదా మంచి లొకేషన్‌లో వాటి యజమానుల కోసం పెంపుడు జంతువుల చిత్రాలను తీయడం కూడా వ్యాపారంగా మలుచుకుంటున్నారు. యజమానులు, ఇంటికి వచ్చేవారితో విధేయతతో ఎలా ఉండాలో కూడా పెట్స్‌కు శిక్షణ ఇస్తూ డబ్బు సంపాదిస్తున్నారు. యజమానులు రోజంతా పనిలో నిమగ్నమవుతుండడంతో వాటిని సంరక్షించే సమయం దొరకదు. అందుకు వీలుగా పెంపుడు జంతువుల డేకేర్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. దేశవ్యాప్తంగా జరిగిన కొన్ని నివేదికల ప్రకారం.. ఇండియాలో ఏటా 6లక్షల పెంపుడు జంతువులను దత్తత తీసుకుంటున్నారు. వాటిలో ఎక్కువ భాగం కుక్కలు ఉన్నాయి. దేశంలో పెంపుడు జంతువుల మార్కెట్ రూ.2వేలకోట్లు పైగా ఉంది. పెట్ ఫుడ్ మార్కెట్ ఏటా 13.9? వృద్ధి చెందుతోంది. 2025 నాటికి దాదాపు రూ.6వేల కోట్లకు చేరుకుంటుందని అంచనా. ప్రపంచ వ్యాప్తంగా పెట్‌డాగ్స్ సంఖ్య ఈ కింది విధంగా ఉంది.

జమ్ము కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ఉద్రవాది హతం

శ్రీనగర్ : జమ్ముకశ్మీర్‌లోని షోపియాన్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ టెర్రరిస్టు హతమయ్యాడు. గురువారం షోపియాన్‌లోని కతోహలెన్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో ఓ టెర్రరిస్టును మట్టుబెట్టామని కశ్మీర్ జోన్ పోలీసులు తెలిపారు. అతడిని ద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రసంస్థకు చెందిన ఉగ్రవాదిగా గుర్తించామని వెల్లడించారు. ఘటనా స్థలంలో ఆయుధాలు, యుద్ధ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మరో ఘటనలో రామ్‌గఢ్ సెక్టార్‌లోని అంతర్జాతీయ సరిహద్దుల వద్ద జరిగిన కాల్పుల్లో ఓ జవాన్ గాయపడ్డారు. కాల్పుల విరమణ ఒప్పం దాన్ని ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ సైన్యం కాల్పులకు తెగబడింది. దీంతో సరిహద్దు భద్రతా దళానికి చెందిన ఓ జవాన్ తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు.

చాయ్ ఇవ్వలేదని డాక్టర్ ఆపరేషన్ మధ్యలో వెళ్లిపోయాడు

ముంబై, నవంబర్ 9(ఆర్ఎన్ఏ)ః డబ్బుల కోసమే కాకుండా, మానవత్వంతో సేవలందించటం వైద్యుల కర్తవ్యం. తన వద్దకు వచ్చిన వారి ప్రాణాలను రక్షిస్తున్న ఘనత వైద్యులకే దక్కుతుంది. అయితే ఇటీవల పరిస్థితుల్లో మార్పులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుప్రతులనే తేడా లేకుండా వైద్యవవస్థ వ్యాపారంగా మారింది లాంటి ఓ షాకింగ్ ఘటనే మహారాష్ట్రలో చోటుచేసుకుంది. వృత్తి ధర్మం మరిచిన ఓ వైద్యుడు రోగిపట్ల నిర్లక్ష్యంగా వ్యహరించాడు. డ్యూటీ చేస్తుండగా తనకు టీ ఇవ్వలేదని ఆపరేషన్ థియేటర్ నుంచి మధ్యలో వెళ్లిపోయాడు సదరు వైద్యుడు. నాగ్‌పూర్‌లోని మౌడ మండల ప్రభుత్వ ఆసుపత్రిలో నవంబర్ 3న జరగ్గా.. ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల ప్రకారం.. మౌడ ప్రభుత్వాసుపత్రిలో గత శుక్రవారం ఎనిమిది మహిళలకు కుటుంబ నియం త్రణ ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఈ క్రమంలో నలుగురు మహిళలకు ఆపరేషన్ చేసిన వైద్యుడు తేజ్‌రంగ్ భలవి.. మిగిలిన వారికి కూడా సర్జరీ చేసేందుకు ముందుగా అనస్తీషియా ఇచ్చాడు. అయి తే ఆసుపత్రి సిబ్బందిని ఓ కప్ చాయ్ తీసుకురావాలని వైద్యుడు కోరాడు. కానీ ఎవరూ అతనికి టీ తీసుకోని రాలేదు. దీంతో ఆగ్రహం చెందిన డాక్టర్ భల్వాయి.. మిగతా నలుగురికి కుటుంబ నియం త్రణ ఆపరేషన్ చేయకుండానే ఆపరేషన్ థియేటర్ నుంచి వెళ్లిపోయాడు. విషయంపై వెంటనే ఆ సుపత్రి సిబ్బంది జిల్లా వైద్యాధికారికి ఈ విషయం తెలపగా.. ఉన్నపళంగా మరో వైద్యుడిని మహిళ లకు సర్జరీలు చేసేందుకు పంపించారు. అనంతరం డాక్టర్ భలవి ప్రవర్తనపై జిల్లా యంత్రాంగం సీరి యస్ అయ్యింది. ముగ్గురు సభ్యులతో కూడిని కమిటీని ఏర్పాటు చేసి వైద్యుడిపై విచారణ చేపట్టి నట్లు నాగ్‌పూర్ జిల్లా పరిషత్ సీఈవో సౌమ్య శర్మ తెలిపారు. ఇది చాలా తీవ్రమైన విషయమని, నివేదిక వచ్చిన తర్వాత అతనిపై చర్యలు తీసుకుంటామన్నారు.

కావాలనే తప్పుడు ప్రచారాలు : ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి

పెద్దపల్లి,నవంబర్9 (ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వాన్ని, కాళేశ్వరం ప్రాజెక్టును అప్రదిష్ట పాలు చేయడమే లక్ష్యంగా ఢిల్లీ పెద్దల ఆదేశాలతో అధికారులు నివేది కను రూపొందించినట్టుగా కనబడుతున్నదని ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ రెండు పిల్లర్ల కుంగుబాటుపై పెద్దపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ సాగునీటి శాఖ అక్టోబర్ 25, 29 తేదీలలో, నవంబర్ 1 న సమర్పించిన సమాచారాన్ని సమగ్రంగా అధ్యయనం చేయకుండానే హడావుడిగా నివేదికను రూపొందించినట్టుగా కనబడుతున్నదని ఆరోపించారు. వారు అడిగిన 20 అంశాలకు గానూ 17 అంశాలకు సంబంధించిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అందించినట్లు వివరించారు. మిగతా 3 అంశాలకు సంబందించిన సమాచారం త్వరలో సమర్పిస్తామని పేర్కొన్నారు. వాటి కోసం వేచి చూడకుండానే హడావుడిగా నివేదికను వండి వార్చడంలో వారి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బ్యారేజీ పిల్లర్లు కుంగి పోవడానికి ఒకటి కాదు అనేక కారణాలు ఉన్నాయని.. ప్లానింగ్, డిజైనింగ్, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, నిర్వాహణ లోపాలు అంటూ నివేదికలో రాయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నమే తప్పా బ్యారేజీ పునరుద్ధరణకు నిర్మాణాత్మక సూచనలు చేయడంలో నివేదిక విఫలమైందన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్

చెన్నూరు: అసెంబ్లీలో ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ మంచిర్యాల జిల్లా చెన్నూరులో నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి చెన్నూరు పట్టణంలోని ఆర్వో కార్యాలయానికి వెళ్లిన సుమన్.. నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుముందు పట్టణంలోని శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, ఎమ్మెల్యే బాల్క సుమన్ తరఫున రెండో సెట్ నామినేషన్‌ను మాజీ మంత్రి బోడ జనార్దన్ చెన్నూరు పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో దాఖలు చేశారు. ఆయనవెంట చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, వైస్ చైర్మన్ భైస ప్రభాకర్, సీనియర్ నాయకులు రిక్కుల మధుకర్, రామ్ లాల్ ఉన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు చెన్నూరు పట్టణంలోని శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది.

సిఎన్టీ ఓటర్లు ఎవరిని గెలిపిస్తారు.?

సానుభూతా .? సామాజికమా.?

- అత్యధిక ఓటర్లు ఎవర్ని అందలం ఎక్కిస్తారు.?
- రాజకీయ వారసులకు సానుభూతి పని చేసేనా.?
- అభ్యర్థుల గెలుపుకు పెద్దపీట వేసేనా.?
- నగరానికి మోడీ రాకతో తెలంగాణ సమాజంలో పెను మార్పులకు దారితీసేనా.?
- రేపటి ఎస్సి వర్గీకరణ ఎన్నికల్లో గెలుపుకి వేదికయ్యేనా.?

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ఈరోజు ఏదో అద్భుతం జరగబోతుంది.ఇప్పటికే అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లాస్య నందిత గత ఏడు నెలలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి, మరోవైపు పాదయాత్రలు చేపట్టి సాయన్న రాజకీయ వారసురాలుగా గుర్తింపు పొందారు.కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి విటల్ గుమ్మడివెన్నెల,దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్ మరణాంతరం రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారడంతో,అదే గాక గతంలో రాహుల్ గాంధీ తెలంగాణకు విచ్చేసినప్పుడు గద్దర్ కుటుంబంలో ఒక్కరికి రాజకీయంగా అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడం, హైదరాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థిగా జీవి వెన్నెలను రెండో జాబితాలో ప్రకటించిన విషయం తెలిసిందే. మహిళా సాధికారిత లో పీహెచ్డీ చేసిన అనుభవంతో ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలో తనకు బాగా తెలుసు అని తెలిపారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ త్రిముక పోటీలో బిజెపి ఎక్కడ? స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు 1957 నుంచి 1965 వరకు జనరల్ స్థానంలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 1967లో ఎస్సీ రిజర్వుడ్ గా రూపాంతరం చెందిన విషయం తెలిసిందే.అప్పటినుండి ఇప్పటివరకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కుల ప్రాతిపదికన అభ్యర్థులను పరిగణలోకి తీసుకుంటే, కేవలం మూడు సార్లు మాత్రమే మాదిగ సామాజిక వర్గం వారు కంటోన్మెంట్ నుండి ప్రాతినిధ్యం వహించారు,అదే గాక 45 ఏళ్లు 9సార్లు ఎస్సీ మాల వర్గానికి చెందినవారు ప్రాతినిధ్యం వహించినట్లు రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2008 కుల జనగణన ప్రాదిపదికన కంటోన్మెంట్ నియోజకవర్గం జనరల్ గా రూపాంతరం చెందే సమయంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరికొంత ప్రాంతాన్ని కలిపి సికింద్రాబాద్ కంటోన్మెంట్(71) ఎస్సీ రిజర్వుడ్ కొనసాగించారు. 2009 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి శంకర్రావు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు.దాని తర్వాత2014లో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత వచ్చిన మొట్టమొదటి ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గ నుంచి టిడిపి అభ్యర్థిగా దివంగత నేత సాయన్న పోటీ చేసి విజయం సాధించారు. ఆ తరువాత రాజకీయ సమీకరణలో భాగంగా ఆయన టిడిపిని వీడి టిఆర్ఎస్ లో చేరి 2018 ఎన్నికల్లో కూడా సాయన్న విజయంసాధించారు.1967 నుంచి 2018 వరకు ఓకే మహిళా అభ్యర్థి మంకమ్మ ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ లో ఎవరు ఊహించని విధంగా "సర్వే సత్యనారాయణ బిజెపి" అభ్యర్థిగా వెలుగులోకి రావడం అది ఈరోజు మూడింటికి నామినేషన్ల సమయం ముగిసేలోపుగా నామినేషన్ దాఖలు చేస్తారని విశ్వసనీయసమాచారం. రాజకీయ ప్రజ్ఞాశాలి. గతంలో కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉంది రెండుసార్లు ఎంపీగా గెలిచి కేంద్రంలో సహాయక మంత్రిగా సేవలందించిన అనుభవం ఆయనకు ఉంది. ఈ రెండు కూడా సర్వే సత్యనారాయణకు కలిసొచ్చే అంశాలు. భారతీయ జనతా పార్టీ సర్వే సత్యనారాయణను బలపరిస్తే బోర్డు పరిధిలో ఉన్న మాజీలు, తాజా మాజీలు,ద్వితీయ శ్రేణి నాయకులు అందరూ ఆయన వైపే ఉంటారు.రేపటి ఎన్నిక ఆయన గెలుపుకు పెద్ద పీఠం వేసినా కూడా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు? సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో సానుభూతి కనుమరుగై రెండు పార్టీలు గల్లంతైన,రాజకీయ చాణిక్యుడు సర్వేకు ప్రజలు పట్టం కట్టినా ఛాన్స్ లేకపోలేదు. తాజాగా 2023 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిఆర్ఎస్ కాంగ్రెస్ మహిళా అభ్యర్థులను బరిలోకి దించగా,బిజెపి నుంచి ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించకపోవడంతో కంటోన్మెంట్లో ద్విముఖ పోటీన, త్రిముఖ పోటీన అన్నది ప్రశ్నార్థకంగా మారింది? బిజెపి అభ్యర్థి మహిళ అయితే త్రిముఖ పోటీ ఉండడం ఖాయమని తెలుస్తుంది. కానీ సర్వే ని బలపరుస్తే మాత్రం పోటీ హీటెక్కుతుంది.కాగా ప్రస్తుతం బరిలో ఉన్న ఇరువురు తమ తండ్రులను కోల్పోయి ఎన్నికల బరిలో నిలవడం ప్రత్యేకం, ఇరువురికి కూడా సానుభూతి పని చేస్తుందా? సానుభూతితో పాటు పార్టీ అండగా నిలిస్తే విజయం దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయా ?. 1967 నుంచి 2018 వరకు మహిళ రాజకీయాలు చేసే తాజాగా మరొకసారి కంటోన్మెంట్ నియోజకవర్గంలో మహిళలు మరొకసారి తెరమీదకి రావడంతో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బిజెపి అభ్యర్థి సర్వే సత్యనారాయణ అయితే ఈ రాజకీయ పోటీ తారాస్థాయిలో ఉండే అవకాశం ఉంది.

సానుభూతా.? పార్టీ ప్రభావమా.? అభ్యర్థి ఎఫెక్టా.?

ఇంతకీ కంటోన్మెంట్ నియోజకవర్గంలో సానుభూతి పనిచేస్తుందా? పార్టీల ప్రభావం చూపుతాయా?లేక అభ్యర్థిని చూసి ఓట్లు వేసి గెలిపిస్తారా అన్నది మాత్రం ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యే వరకు ఎదురు చూడాల్సిందే. ఏం జరుగుతుందో కాలమే సమాధానం చెప్పనుంది.ఏది ఏమైనా ఈ త్రిమిక పోటీలో ప్రజలు ఎవరిని ఎన్నుకుంటారో ఎన్నికల ఓట్ల లెక్క తేల్చనుంది.

నియోజకవర్గంలో అభ్యర్థులు సానుభూతి పనిచేసేనా.?

కంటోన్మెంట్ బరిలో నిలిచిన మహిళా మణులు సానుభూతితో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఒకరికి స్థానిక దివంగత ఎమ్మెల్యే సాయన్న, మరొకరు ప్రజా యుద్ధనౌక,ఉద్యమ నాయకుడు దివంగత గద్దర్ ఇరువురిలో ఎవరి సానుభూతి ఎక్కువ పని చేస్తుందో ఎన్నికలు తేల్చున్నాయి. పార్టీల ప్రభావం కంటే ఈ సానుభూతే వీళ్లకు కలిసి వస్తుందని అభ్యర్థులు భారీ అంచనాలు పెట్టుకున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు కలిసొచ్చే అంశమని అభ్యర్థి లాస్య నందిత ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ తన తండ్రి ఉద్యమ సమయంలో విప్లవ పాటలతో తెలంగాణ ప్రజలని చైతన్య వంతులను చేసిన గొప్ప ప్రజాయుద్ధనౌక వీరల గుమ్మడి గద్దర్న.ఆయన అభిమానులు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉన్నారని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని,కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలు తన గెలుపుకు శ్రీ రామ రక్ష అని అభ్యర్థి వెన్నెల అభిప్రాయంలో ఉన్నారు. సాయన్న స్థానిక ప్రజలకు సుపరిచితం, ఆయన రాజకీయ వివాదాల్లోను, ఇతరులపై వ్యక్తి గత ఆరోపణలు చేసిన దాఖలాలు లేవు.కూతురుగా లాస్య నందిత అరంగ్రేటం చేయడంతో కలిసి వస్తుందని స్థానిక నేతలు భావిస్తున్నారు.ఇటు గద్దర్ కూతురు కూడా గద్దర్ అంటే తెలియని వారు లేరని ఆయన ఆటపాటతో ప్రజలను చైతన్య ప్రచారాన్న ప్రభావంతో ప్రజలు తనకు పట్టం కడతారని చెప్పి స్థానిక కాంగ్రెస్ నాయకులు బోలెడు ఆశలు పెట్టుకున్నారు.

నియోజకవర్గంలో మాదిగలు వర్సెస్ మాలలు

నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2 రెండు లక్షల నలఫై వేలు పై చిలుకు కాగా మాలలు 40,000 వేలు పైచిలుకు, మాదిగలు 60 వేల పై చిలుక ఉంటారు. ఇతరుల సంఖ్య చెప్పనవసరం లేదు. నియోజకవర్గం ఏర్పడిన తొలినాళ్లలో మాదిగలు అధికారం చేపట్టి నియోజకవర్గానికి సేవ చేశారు, 2018 తర్వాత తీరు మారింది మాల సామాజిక వర్గం ఎమ్మెల్యేగా గెలిచి అధికారాన్ని చేయికించుకున్నారు. నియోజక వర్గంలో మరొకసారి మాదిగ సామాజిక వర్గం అధికారం చేపట్టాలని ఊవిళ్ళూరుతోంది. అయితే తాజాగా కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలకు ఈ అంశం కలిసొస్తుందని స్థానికులు చెబుతు న్నారు. గత ఐదు పర్యాయాలు మాల సామాజిక వర్గానికి చెందిన సాయన్న సేవలందించిన విషయం అందరికీ తెలిసిందే కానీ ఈ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం ఐక్యంగా ముందుకు వెళ్లి మరో జాతీయ పార్టీ బిజెపి అభ్యర్థి గా సర్వే సత్యనారాయణ త్రిముఖ పోటీలో ఉంటే బిజెపి శ్రేణులు అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఏకమై ముందుకు సాగుతున్నార నివిశ్వసనీయ సమాచారం.అప్పుడు మాదిగ సామాజిక ఓటర్లు ఒకే వైపు అన్నీలకంగామారిన మాదిగ ఓటు బ్యాంకు ఎటు వైపు ప్రయాణం చేస్తుందో వేచి చూడాల్సిందే.రేపు జరగబోయే విశ్వరూప సభలో వర్గీకరణ బిల్లు ఆమోదానికి జై కొడితే స్థానిక మాదిగ సామాజిక ఓటర్లు నాడీ మారుతుంది.బిజెపి పార్టీ అభ్యర్థికి కలిసొస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కూడా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఈసారి మాదిగ సామాజిక వర్గంకు చెందిన వారు ఎమ్మెల్యేగా ఎంపిక అయ్యేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు.

భోగ శ్రావణి అవినీతి అక్రమాలను చూడలేక బిఆర్ఎస్‌లో చేరిక

- మాజీ మున్సిపల్ చైర్మెన్ భోగ శ్రావణి మామ భోగ సత్యనారాయణ

జగిత్యాల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి ప్రవీణ్ చిన్న మామ కుటుంబ సభ్యులు (భోగ వెంకటేశ్వర్లు తమ్ముడు)భోగ సత్యనారాయణ ,భోగ సుజాత కుటుంబ సభ్యులు భోగ శ్రావణి ప్రవీణ్ చేస్తున్న అరాచకాలకు అక్రమాలను దాడులకు వ్యతిరేకిస్తూ బి అర్ ఎస్ నాయకులు క్యాదాసు నాగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలో టవర్ వద్ద బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో భోగ గంగాధర్ (జి అర్) చేట్ పల్లి సుధాకర్, అదెపు సత్యం, తొలిప్రేమ శ్రీనివాస్,రాగుల రాజు,తదితరులు పాల్గొన్నారు.

బొక్క బోర్లా పడిన కేటీఆర్

- ప్రచారంలో ప్రమాదం
- ఆర్మూరు నామినేషన్ ర్యాలీలో అపశృతి
- వాహనం పైనుంచి పడిపోయిన కేటీఆర్
- మాజీ ఎంపీ సురేష్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కూడా గాయాలు

ఆర్మూర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దూసుకెళ్తుంది. సీఎం కేసీఆర్, మంత్రులు, కేటీఆర్, హరీష్ సహా ఇతర మంత్రులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నియోజవర్గాల్లో పర్యటిస్తూ అభ్యర్థుల తరపున జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థిగా జీవన్ రెడ్డి నామినేషన్ వేశారు. అయితే నామినేషన్‌కు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి కేటీఆర్, మాజీ ఎంపీ సురేష్ రెడ్డి సహా ఇతర నేతలు పాల్గొన్నారు. ప్రచారం రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. అయితే ఈ ర్యాలీలో అపశృతి చోటు చేసుకుంది. కేటీఆర్ ప్రచార రథం డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో వాహనం పైనుంచి కేటీఆర్ ఒక్కసారిగా ముందుకు పడిపోయారు. పక్కనే ఉన్న మాజీ ఎంపీ సురేష్ రెడ్డి పూర్తిగా నేలపై పడిపోయారు. జీవన్ రెడ్డి కూడా ముందుకు పడిపోగా కేటీఆర్‌తో పాటు ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి.అయితే ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పిందనే చెప్పాలి. ప్రచార రథం ఎత్తుగా ఉండటంతో పాటు రన్నింగ్‌లో ఉండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే లక్కీగా వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం తర్వాత జీవన్ రెడ్డి ఆర్వో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ప్రమాదానికి గల కారణానాలను ప్రత్యక్షసాక్ష్యులు వెల్లడించారు. ర్యాలీ జరగుతుండగా విద్యుత్ వైర్లు అడ్డుగా వచ్చాయి. దీంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. వాహనంలో పరిమితికి మించి ఎక్కటంతో పాటు రెయిలింగ్ వీక్‌గా ఉండటం, డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని అంటున్నారు. అయితే ఈ ఘటనలో ఎవరికి ఏమీ కాకపోవటంతో బీఆర్ఎస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి.



పార్కింగ్ సదుపాయం లేకున్నా కమర్షియల్ నిర్మాణాలు

- ఉప్పల్‌లో హోటల్లో కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద ఇష్టారాజ్యంగా పార్కింగ్

- ఉదయం సాయంత్రం వేళలో విద్యార్థులకు, స్థానికులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న అక్రమ పార్కింగ్

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ లో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యతో విద్యార్థులకు స్థానికులకు ఉదయం సాయంత్రం వేళలో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఇస్టారాజ్యంగా రోడ్డుపైన టూవీలర్లను, ఫోర్ వీలర్లను, హోటల్స్, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద పార్కింగ్ సదుపాయం లేకుండా రోడ్డుపైనే పార్కింగ్ చేయడంతో స్థానికులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కింగ్ సదుపాయం లేకుండా కమర్షియల్ కాంప్లెక్స్ కట్టడం రోడ్లపైనే ఇస్టానుసారంగా పార్కింగ్ చేయడంతో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించినప్పుడు మాత్రమే ట్రాఫిక్ అక్కడ క్లియర్ అవుతుందని దాని తర్వాత పరిస్థితి యధావిధిగా ట్రాఫిక్ సమస్య కొనసాగుతుందని ఉదయం సాయంత్రం వేళలో విద్యార్థులకు ఉద్యోగస్తులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని పార్కింగ్ లేని హోటళ్లకు కమర్షియల్ కాంప్లెక్స్ లకు నోటీసులు ఇస్తున్నారా.? మూసివేతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

సమస్యలు ట్రాఫిక్ పోలీసులకు పట్టవా.?

ఉప్పల్ చౌరస్తాలో పిస్తా హౌస్, రాఘవేంద్ర హోటల్, వరంగల్ హైవే పై ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న కూత వేడు దూరంలోనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నా కూడా ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణ చేయకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న ట్రాఫిక్ పోలీసులు చూస్తూ ఉండడం పార్కింగ్ సదుపాయం లేని హోటళ్ల వద్ద నో పార్కింగ్ బోర్డు పెట్టకపోవడం స్థానిక ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు ఫోన్ చేయగానే ట్రాఫిక్ క్లియర్ చేసి చేతులు దులుపుకోవడం జరుగుతుందని మరికొద్ది సేపటికి మల్ల అక్కడి నుంచి ట్రాఫిక్ పోలీసులు వెళ్లాక యధావిధిగా రోడ్లపైనే పార్కింగ్ చేయడం యధావిధిగా మారిందని పార్కింగ్ సదుపాయం లేని కమర్షియల్ కాంప్లెక్స్, హోటల్ పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588